TIMES OF VARTHA (17-07-2025)1_times of varha main (13-2).qxd 7/17/2025 9:44 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ గురువారం, 17 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 354 పేజీలు 08 వెల : 6/-


# జలవివాదాలపై కమిటీ

- నదీజలాల సమస్యలపై నిపుణుల కమిటీ
- తెలంగాణలో గోదావరి బోర్డు, ఏపీలో కృష్ణా బోర్డు
- బనకచర్లపై నో డిబేట్ నాలుగు అంశాలపై కుదిరిన అంగీకారం
- ప్రాజెక్టుల వద్ద టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు
- శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణకు చర్యలు
- నిర్ణయాలన్నీ తెలంగాణ విజయమే : రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ
- హాజరైన సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు



**న్యూఢిల్లీ :** తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల అధికారులు, ఇంజినీర్లతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిర్ణయించారు. బుధవారంనా డిక్కడ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో పాటు కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు. సమావేశం ఆద్యంతం సుహృద్భావ వాతావరణంలో జరిగింది. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న అన్ని సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా నాలుగు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెండు రాష్ట్రాలకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం కమిటీ వేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయన్నారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆ ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై చర్చించామన్నారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్రమంత్రి స్పష్టం చేశారని వివరించారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకరించిం దన్నారు. అలాగే టెలిమెట్రీ ఏర్పాటుకు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు, అలాగే తెలంగాణ లేవనెత్తిన కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యలు సాంకేతిక అంశాలతో కూడుకొని ఉన్నాయని అన్నారు. వీటికి పరిష్కారం చూపేందుకు కమిటీ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కమిటీతో తెలంగాణ, ఏపీ లేవనెత్తిన అంశాలపై ప్రాథమిక యంత్రాంగాన్ని రూపొందించి, ఒక రోడ్ మ్యాప్‌తో ముందుకు వెళ్తామని అన్నారు. కాలయాపన లేకుండా సోమవారంలోగానే కమిటీ వేసేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కమిటీలో కేంద్రంతో పాటు ఇరు రాష్ట్రాల నిపుణులు ఉంటారని వివరించారు.

**కమిటీ రిపోర్టు మేరకే తదుపరి చర్యలు**

**సీఎం రేవంత్‌రెడ్డి**

నదీ జలాలపై నిపుణుల కమిటీ రిపోర్టు మేరకే తదుపరి చర్యలు ఉంటాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామనే ప్రతిపాదన చర్చకు రాలేదన్నారు. ఎజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే లేనప్పుడు, దాన్ని ఆపాలనే చర్చే ఉండదని స్పష్టం చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగిందనీ, ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎవరివైపూ మాట్లాడలేదనీ, ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలన్నీ తెలంగాణ విజయమేనన్నారు.

## యాదగిరిగుట్ట

# రైల్వే ప్రాజెక్టుకు రూ.100 కోట్లు

**న్యూఢిల్లీ :** ఘట్‌కేసర్- యాదగిరి గుట్ట ఎంఎంటీఎస్ రైలు ప్రాజెక్టు పనుల నిమిత్తం రూ.100 కోట్లు కేటాయించినట్టు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఈ మేరకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డికి బుధవారం లేఖ ద్వారా తెలిపారు. సుమారు 33 కి.మీ మేర ఉన్న మూడో లైన్ మార్గం కోసం కేటాయించిన రూ.412 కోట్లు విడుదల చేయాలని గత పార్లమెంట్ సమావేశాల్లో జీరో అవర్‌లో ఎంపీ చామల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో చామలకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. 'ఏప్రిల్ 3న జీరో అవర్ సందర్భంగా ఘట్‌కేసర్- యాదగిరి గుట్ట రైలు మార్గం కోసం రూ.412 కోట్లు విడుదల చేయాలని మీరు కోరారు. 2016లో ఎంఎంటీఎస్ కింద ఖర్చు భాగస్వామ్య ప్రాతిపదికకు ఆమోదం లభించింది. కానీ.. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు డిపాజిట్ చేయకపోవడంతో ప్రాజెక్టు ప్రారంభించలేకపోయాం. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పూర్తిగా రైల్వే శాఖ నిధులతో చేపడుతున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టు కోసం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం' అని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశ్వినీ వైష్ణవ్, కేంద్ర రైల్వే సహాయ మంత్రి రవనీత్ సింగ్‌కు ఎంపీ చామల కృతజ్ఞతలు తెలిపారు.



# ఏ స్థాయి నాయకులమైన కాంగ్రెస్‌కి విధేయులమే



తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

8లో..

# స్థానిక పోరుకు సన్నద్ధం




- 5773 ఎంపీటీసీ సీట్లు ఖరారు..
- ఎంపీపీలు, జెడ్పీటీసీలు 566
- తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వైపే రాష్ట్ర సర్కారు మొగ్గు!
- ఎన్నికల సంఘం సూచన మేరకు సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆదేశం

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్థానిక పోరుకు రాష్ట్ర సర్కారు శరవేగంగా సన్నద్ధమవుతున్నది. రాష్ట్రంలో 5, 773 ఎంపీటీసీ స్థానాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. 566 జెడ్పీటీసీ స్థానాలను, 566 ఎంపీపీ స్థానాలను, 31 జిల్లా పరిషత్‌లను ప్రకటించింది. ఇటీవల ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన ముసాయిదాను విడుదల చేసి వచ్చిన పలు అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఫైనల్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఎన్నికల సామాగ్రి(వైట్, పింక్ పేపర్లు, కవర్లు, సీల్స్, అడ్రస్ ట్యాగ్‌లు, స్టేషనరీ, నాన్ స్టేషనరీ వస్తువులు, తదితరాలు)ని సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లు, జిల్లా పరిషత్ సీఈఓలు, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్లకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశాలు జారీ చేశారు. ముందు నుంచి చెబుతున్నట్టుగానే తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే యోచనలో రాష్ట్ర సర్కారు ఉన్నట్టు తెలుస్తోంది. ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది.

**అత్యధిక స్థానాలు నల్లగొండలో..**

**అత్యల్ప స్థానాలు ములుగులో**

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజ కవర్గం(జెడ్పీటీసీలు) స్థానాలు అత్యధికంగా ఉన్న జాబితాలో నల్లగొండ జిల్లా ముందు వరుసలో ఉంది. నల్లగొండ జిల్లాలో ఎంపీటీసీ స్థానాలు 353, జెడ్పీటీసీ స్థానాలు 33, ఎంపీపీలు 33 ఉన్నాయి. అత్యల్ప స్థానాలతో ములుగు జిల్లా చివరి స్థానంలో ఉంది. ఆ జిల్లాలో కేవలం 83 ఎంపీటీసీ, 10 జెడ్పీటీసీ, 10 ఎంపీపీ స్థానాలు మాత్రమే ఉన్నాయి. హైదరాబాద్‌తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మొత్తం అర్బన్ ప్రాంతం ఉండటంతో అక్కడ ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు లేకుండా పోయాయి. తక్కువ ఎంపీటీసీ స్థానాలున్న మండలాల్లో ఎంపీపీ, తక్కువ జెడ్పీటీసీలున్న జిల్లాల్లో జెడ్పీ చైర్మెన్ల ఎంపిక కత్తిమీద సాములా మారే అవకాశముంది.

TIMES OF VARTHA (17-07-2025)1_times of varha main (13-2).qxd 7/17/2025 9:44 AM Page 2

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## బోధన్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బలరాం రాజు వెల్లడించారు. బోధన్ పట్టణం లయన్స్ క్లబ్ సమావేశ భవన్ లో బుధవారం మాజీ అధ్యక్షులు రవి, గంగులు అధ్యక్షతన ప్రెస్ క్లబ్ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా శ్రీనివాస్, కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారిగా అహ్మద్, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, రాజేష్, సహాయ కార్యదర్శులుగా కారం స్వామి,సాయిలు, సభ్యులుగా గోపి, అనిల్, రాజశేజర్, సంగమేశ్వర్, మల్లేష్, అబ్బయ్య గౌరవ అధ్యక్షులు రవి, ముఖ్య సలహా దారులుగా గంగులు, బలరామరాజులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారికి శాలువలతో ఘనంగా సభ్యులు సన్మానించారు.

## పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని 20,2,1వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ బుధవారం పర్యటించారు. వార్డుల్లో పారిశుధ్యం, ఇంటింటికీ చెత్త సేకరణను తనిఖీ చేశారు. అచన్‌పల్లి లోని మహాత్మా జ్యోతి బాఫూలే సంక్షేమ హాస్టల్‌ను సందర్శించారు. ఉపాధ్యాయులతో కలిసి హాస్టల్లోని వసతుల గురించి తెలుసుకున్నారు.



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఉదయం 11.05 గంటలకు డిచ్పల్లిలోని పోలీస్ బెటాలియన్ కు చేరుకున్న గవర్నర్ ను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. రాజ్యసభ సభ్యులు కే. ఆర్. సురేష్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ, తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి తదితరులు గవర్నర్ కు సాదర స్వాగతం పలికారు. అదేవిధంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం బెటాలియన్ గెస్ట్ హౌస్ ఆవరణలో ఉన్నతాధికారులతో కలిసి గవర్నర్ మొక్కలు నాటారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో గవర్నర్ తెలంగాణ విశ్వ విద్యాలయానికి చేరుకుని, స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## విద్యార్థుల రియంబర్స్ మెంట్ చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ కి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు రాకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు..కాలేజీలో స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ రాకపోవడం వల్ల పలువురు ఫీజులు కట్టలేక చదువుకోకుండా మధ్యలోనే అపేస్తున్నారని అన్నారు.. వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు . లేని యెడల బోధన్ డివిజన్ లో అన్ని మండలాల్లో ఎక్కడికక్కడ రాస్తారోకోలు, ధర్నాలు, నిరసన కార్యక్రమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ కార్యదర్శి నిఖిల్ , బోధన్ పట్టణ కార్యదర్శి వీరేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్ స్టూడెంట్స్ కు బుక్స్ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో బుధవారం కంటేశ్వర్ లోని గుర్బాబాది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు క్రిపాల్ సింగ్ హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. స్కూల్ సపోర్టింగ్ లో భాగంగా అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన బాల బాలికలకు ఎన్నో సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి, కార్యదర్శి పి. రాఘవేంద్రబాబు, కోశాధికారి అంకం రాజేందర్, డిస్ట్రిక్ట్ చైర్మన్లు రమేష్ బాబు, జిల్కర్ విజయానంద్, పూర్వ అధ్యక్షుడు ఇరుమల శివలింగం, పూర్వ డిస్ట్రిక్ట్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్నస్వామి, ఉపాద్యాయురాలు శ్రీవాణి పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో
# అందరూ భాగస్వాములు కావాలి

- సమిష్టి కృషితోనే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యం
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- టీ.బీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

క్షయ వ్యాధి రహిత దేశంగా భారత్ ను తీర్చిదిద్దాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై రాష్ట్ర గవర్నర్ బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.., సమిష్టి కృషితోనే సమగ్ర ప్రగతి కల సాకారం అవుతుందని, ఈ దిశగా ప్రభుత్వ యంత్రాంగం అధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు అన్ని వర్గాల వారు తోడ్పాటుగా నిలువాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరు తమకంటూ ఏదైనా ప్రతిభను కలిగి ఉంటారని, దానిని సమాజ ప్రగతి కోసం వినియోగించాలని, దీనిని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలని అన్నారు. సామాజిక, సాహితీ, సేవా, క్రీడా తదితర అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు, తమతమ రంగాల ద్వారా ఆయా మాధ్యమాలను ఉపయోగిస్తూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు




పొందిన జిల్లాకు చెందిన మలావత్ పూర్ణ, గుగులోత్ సౌమ్యలను టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ లుగా వ్యవహరించాలని గవర్నర్ కోరారు. కవులు, రచయితలు తమ రచనల ద్వారా, కళాకారులు ప్రదర్శనల ద్వారా ప్రజలను టీ.బీ నిర్మూలన దిశగా చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, రెడ్ క్రాస్ సొసైటీ చక్కటి సమన్వయం ఏర్పర్చుకుని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. టీబీ నిర్మూలనకై చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను అందించాలన్నారు.

### టీ.బీ లక్షణాలు ఉన్నవారికి పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నాం.. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.., జిల్లాలో స్థితిగతులు, భౌగోళిక స్వరూపం, ప్రాముఖ్యతల గురించి ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ దృష్టికి తెచ్చారు. క్షయ వ్యాధి నిర్మూలన చర్యలలో భాగంగా హై రిస్క్ గ్రూప్ లో ఉన్న వారందరికీ స్క్రీనింగ్, ఎక్స్ రే చేయిస్తున్నామని, టీ.బీ లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విరివిగా ఎక్స్ రే పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, దాతల సహకారంతో టీ.బీ పేషంట్లకు పోషకాహార కిట్లను అందిస్తున్నామని అన్నారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. క్షయ నిర్మూలన కోసం విశేషంగా చేసిన కృషి వల్ల 2022 - 23 సంవత్సరానికి గాను జిల్లాకు గోల్డ్ మెడల్ దక్కిందని అన్నారు. తలసేమియా బాధితులకు అవసరమైన బ్లడ్ యూనిట్లను రెడ్ క్రాస్ ద్వారా సమకూరుస్తున్నామని, వృద్ధుల కోసం రెడ్ క్రాస్, జిల్లా యంత్రాంగంల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యధిక సభ్యత్వాలు, విస్తృత సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణను గుర్తిస్తూ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ఇప్పటికే అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు వరించాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ, క్షయ నివారణలో నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని సూచించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్ రెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "జిల్లా ప్రముఖులతో గవర్నర్ ఇష్టాగోష్టి"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న వయసులోనే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ



జిల్లాకు చెందిన ఇంటర్నేషనల్ సాకర్ క్వీన్ గుగులోత్ సౌమ్య





జిల్లాకు చెందిన ప్రముఖ తబలా ఆర్టిస్ట్ పాయల్ కోట్గీర్కర్

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిజామాబాద్ జిల్లాలోని వివిధ రంగాలలో ప్రావీణ్యులై గుర్తింపు పొందిన ప్రముఖులతో ఆయన ఇష్టాగోష్టి నిర్వహించారు. ఇందులో భాగంగా ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ఇష్టాగోష్టి భేటీ నిర్వహించారు. ఆయా రంగాలలో సేవలందిస్తున్న ప్రముఖుల గురించి గవర్నర్ పేరుపేరున వివరాలు తెలుసుకుని అభినందించారు. ఇందులో భాగంగా చిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ, అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారిణి గూగులోత్ సౌమ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్ లతో పాటు బల్లాష్టు మల్లేష్ (థియేటర్ ఆర్టిస్ట్), కందకుర్తి యాదవరావు (చరిత్రకారులు), చిన్ని కృష్ణుడు (ఆదర్శ రైతు), అమృతలత (ప్రముఖ రచయిత), నాలేశ్వరం శంకరం (కవి), వీ.పీ. చందన్ రావు (కవి, రచయిత), అష్ట గంగాధర్ (జానపద కళాకారులు), పాయల్ కోట్గీర్కర్ (ప్రముఖ తబలా వాయిద్య కారులు), పంచరెడ్డి లక్ష్మణ్ (ప్రముఖ కవి), గణపతి అశోక శర్మ ( అష్టావధాని), తల్లావజ్జల మహేష్ బాబు (ప్రముఖ కవి), కాసర్ల నరేష్ రావు ( కవి, రచయిత), ఘనపురం దేవేందర్ (కవి, వ్యాఖ్యాత), డాక్టర్ డి.శారద (ప్రముఖ విద్యావేత్త, రచయిత), గంట్యాల ప్రసాద్ (సాహితీవేత్త), తిరుమల శ్రీనివాస్ ఆర్య (ప్రముఖ కవి), కత్తి గంగాధర్ (సాంస్కృతిక విభాగం విలేఖరి), బోచ్కర్ ఓంప్రకాష్ (కవి, అష్టావధాని), ఆరుట్ల శ్రీదేవి (సాహితీ పరిశోధకులు), శ్రీమన్నారాయణ చారి (కవి, ప్రముఖ వ్యాఖ్యాత), కళా లలిత (ప్రముఖ యాంకర్), బి.కళా గోపాల్ (కవి, రచయిత), మద్దుకూరి సాయిబాబు (సామాజిక సేవా కార్యకర్త, రచయిత), చింతల గంగాదాస్ (కవి, వ్యాఖ్యాత), చింతల శ్రీనివాస్ గుప్తా ( ప్రముఖ కవి), డాక్టర్ అన్నందాస్ జ్యోతి (విద్యావేత్త, రచయిత), కైరకొండ బాబు (ప్రముఖ చిత్రకారులు), సిర్ప లింగం (ప్రముఖ కళాకారులు), చిందు బాబయ్య (కళాకారులు), మహమ్మద్ రషీద్ (రేలా రే రేలా ఫేం కళాకారుడు), సాయి లవోల (జానపద కళాకారులు), జయలక్ష్మి (నాట్య గురువు), గంగాదేవి (జానపద గాయని), పసునూరి వినయ్ కుమార్ (కొరియోగ్రఫర్), టి. స్వప్నా రాణి (మ్యూజిషియన్), కే. సంతోష్ కుమార్ ( వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్), అష్ఫాక్ ఆస్పీ (ఉర్దూ కవి, వ్యాఖ్యాత), దారం గంగాధర్ (రచయిత) తదితర 40 మంది వివిధ రంగాల ప్రముఖులతో చర్చ గోష్టి జరిపిన అనంతరం గవర్నర్ వారితో పాటు, జిల్లా అధికారులతో కలిసి ఫోటో సెషన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళల సాధికారతే లక్ష్యం..





### .ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...
### ఎడపల్లిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయని, మహిళల సాధికారతే ప్రధాన లక్ష్యంగా రూపొందించిన ఈ కార్యక్రమాలు ప్రజల నుండి విశేష ఆదరణ పొందుతున్నాయని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బుధవారం తెలిపారు. ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు కన్వెన్షన్ హాల్‌లో జరిగిన డివిజన్ స్థాయి కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అడిషనల్ కలెక్టర్ అంకిత్‌తో కలిసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...మహిళా సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతతో ఉందని, మహిళల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు. సోలార్ ప్లాంట్లు, ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీన్లు, బజార్లు, పాఠశాలలు వంటి పథకాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలను విలీనం చేసి కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల పరిధిలోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. మహిళా సాధికారత, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సంబరాల్లో భాగంగా కళాజాతాలు వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు పథకాల కింద మొత్తం రూ.30.98 కోట్ల విలువైన చెక్కులను శాసనసభ్యులు పంపిణీ చేశారు. వీటిలో బ్యాంకు లింకేజి కింద 112సంఘాలకు రూ.13.49 కోట్లు, లోన్ బీమా కింద 41 మంది మరణించిన సభ్యులకు రూ.40.64 లక్షలు,ప్రమాద బీమా కింద 4గురికి రూ.40 లక్షలు,వడ్డీలేని రుణాల కింద 3896 సంఘాలకు రూ.3.91 కోట్లు, స్త్రీనిధి కింద 632 సంఘాలకు రూ.12.78 కోట్లు ఉన్నాయి. ఈ సంబరాలు మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకువస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లాస్థాయి నాయకులు గడుగు గంగాధర్, మండల నాయకులు పులిశ్రీనివాస్, పీడీ సాయగౌడ్, అడిషనల్ డిఆర్డీఓ మధుసూదన్, డీపీఎం నీలిమ, వివిధ మండలాల తహసీల్దార్లు సంధ్యారాణి, మోహన్, కిరణ్, జిల్లా సమాఖ్య అధ్యక్షులు హేమలత, వివిధ మండలాల అధ్యక్షురాళ్లు, 5మండలాల ఏపీఎం, సీసీలు, వీఓఏలు, మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
17-07-2025


# అగ్రవర్ణాల ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తొలగించాల్సిందే

**బాసర ట్రిపుల్ ఐటీలో బీసీ విద్యార్థులకు అన్యాయం**

**తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అగ్రవర్ణాలకు కల్పించిన పది శాతం రిజర్వేషన్లను వెంటనే రద్దు చేసి, ఆ కోటాను బీసీలకు వర్తింపజేయాలని తెలంగాణ బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడంతో, విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్సుకు ఎవరైనా అడ్డుపడితే, తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రిపుల్ ఐటీ బాసర విశ్వ విద్యాలయ అడ్మిషన్లలో బీసీ బిడ్డలకు అన్యాయం జరిగిందని ఆవేదన చెందారు. ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 564మార్కులకు కటాఫ్ ఉండగా, బీసీ ఏ కేటగిరీలో 571మార్కులు, బీ కేటగిరీలో 578మార్కులు, సీ కేటగిరీలో 566మార్కులు, డీ కేటగిరీలో 579మార్కులకు కటాఫ్ జరిగిందని, బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయానికి బాసర ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల ప్రక్రియనే నిదర్శనమని లెక్కలతో వివరించారు. రిజర్వేషన్ల ఉద్యమంలో రాజీలేదని, త్వరలో లక్షలాది బీసీలతో సమావేశం నిర్వహించి, భవిష్యత్తు ప్రణాళిక ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంతకుముందు ఆయనను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హెచ్. రేవంత్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కరిపే రవీందర్, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోల్ డివిజనల్ కార్యాలయ సూపరింటెండెంట్ పోల శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన సందర్భంగా పీడీఎస్‌యూ నాయకుల ముందస్తు అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనలో భాగంగా డిచ్పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీకి గవర్నర్ రాక సందర్భంగా నిజామాబాద్ నగరంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా నాయకులు నిఖిల్ ను ముందస్తు అరెస్టు చేసి ఫోర్త్ టౌన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీల చాన్సలర్ హోదాలో తెలంగాణ విశ్వవిద్యాలయానికి గవర్నర్ గారు వస్తున్న సందర్భంగా యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఇంజనీరింగ్ కోర్సులను తీసుకురావాలని, గర్ల్ హాస్టల్ నిర్మాణం మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నూతన యుజిసి ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని, లక్షల రూపాయలు ఖర్చు చేసి తెలంగాణ వర్సిటీ స్నాతకోత్సవానికి యూనివర్సిటీ విద్యార్థులను పిలువకపోవడం సరైంది కాదన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా తెలంగాణ యూనివర్సిటీ ప్రక్షాళన చేయాలని, యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించే విధంగా గవర్నర్లు చొరచూపాలని అన్నారు. ఇందులో భాగంగా చేపట్టిన అక్రమ అరెస్టులను ఖండించారు.

## కష్టసాధ్య విజయగాథ డాక్టర్ కందుకూరి రాము

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తండ్రి లేని చిన్న వయసులోనే తల్లి చంద్రకళ ఆశ్రయంతో రెండవ సంతానంగా ఎదిగిన కందుకూరి రాము, జీవితంలోని కష్టాలను సవాళ్లుగా మార్చుకున్నారు. కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడటానికి చదువుతో పాటు అనేక రకాల పనులు చేశారు. 2000 నుంచి 2003 వరకు అంకిత హోమియో క్లినిక్‌లో కంపౌండర్‌గా, చెరకు రసం షాప్‌లో పని చేసినవాడిగా, వేసవి రాత్రుల్లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేశారు. ఈ కృషి వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం – తల్లికి భారం తగ్గించడం, చదువును ఆపకుండా కొనసాగించడం. ఇంటర్మీడియట్ పూర్తయిన తర్వాత ఆత్మవిశ్వాసంతో ఒక హోల్‌సేల్ షాపులో ఫైనాన్స్ బాయ్‌గా పనిచేసి 2009 వరకు కుటుంబానికి అండగా నిలిచారు. ఆ తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో ఉచిత సీటు పొందడం ద్వారా పీజీ పూర్తి చేశారు. తరువాత మరింత అనుభవం కోసం రాము పలు కాలేజీల్లో లెక్చరర్‌గా పనిచేశారు. ఈ విధంగా 13 సంవత్సరాలపాటు క్రమం తప్పకుండా శ్రమించి, విలువైన అధ్యాపక అనుభవం సంపాదించారు. చదువును కొనసాగిస్తూ, కుటుంబానికి తోడ్పడటానికి ఎన్నో రకాల పనులు చేస్తూ తన లక్ష్యాన్ని మరిచిపోలేదు. చిన్నతనంలోనే తన మనసులో వేసుకున్న 'కామర్స్‌లో పీహెచ్‌డీ' చేయాలన్న కల కోసం రాత్రింబవళ్లు విశ్రమం లేకుండా శ్రమించారు. ఆ కృషి ఫలంగా 2023 సెప్టెంబర్ 28న డాక్టరేట్ పూర్తి చేసి, ఆ కలను సాకారం చేసుకున్నారు. ఇప్పుడు ఆ కలకు గౌరవంగా, డాక్టర్ కందుకూరి రాము తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పీహెచ్‌డీ సర్టిఫికెట్ స్వీకరించారు. తన జీవితంలో దారులు చూపిన ప్రతి ఒక్కరికీ రాము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నెన్ని అడ్డంకులు ఎదురైనా, పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ, మంచి మార్గదర్శకులు ఉంటే ఏ కలలైనా నెరవేర్చుకోవచ్చన్నది ఆయన జీవితం మనందరికీ స్పష్టంగా చూపిస్తుందని రాము తన అనుభవాన్ని వ్యక్తం చేశారు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు...





**రైతులకు బై బ్యాక్ ఒప్పంద పత్రాల పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ రైతులు చెరకు లేదా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని,తద్వారా షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ లేదా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు సాధ్యమవుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.బుధవారం ఎడపల్లిలోని సరయు గార్డెన్స్‌లో బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, ప్రియునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ పామ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని, దీనికి ప్రభుత్వం నుండి కూడా ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పంట యాజమాన్యం,గెలల కొనుగోలుకు సంబంధించిన పూర్తి వివరాలను రైతులకు వివరించారు. ప్రియునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు ఆయిల్ పామ్ సాగులో మెలకువలు, నూతన పద్ధతులు,సాగుకు అవసరమైన వనరులు, ప్రభుత్వ పథకాలపై రైతులకు వివరణాత్మక ప్రెజెంటేషన్ ఇచ్చారు.ముఖ్యంగా, రైతులు పండించిన ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేసే విధానం,ధరల స్థిరీకరణ,రవాణా సౌకర్యాలపై అధికారులు స్పష్టత ఇచ్చారు.ఈసదస్సు ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,నాయకులు గడుగు గంగాధర్, మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్,అంతిరెడ్డి రాజిరెడ్డి, రజిత యాదవ్, లింగం, ప్రి యూనిక్ సంస్థ ఏజీఎం మల్లేశ్వర రావు, డైరెక్టర్ పాశం ప్రసాద్, వ్యవసాయ అధికారులు, డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పందుల బెడదతో అన్నదాత ఆవేదన...

**అధికారుల చర్యలకై విజ్ఞప్తి...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం అంబం గ్రామంలో ఓ రైతు తమ పొలంలో నాటిన పంటలను ఊర పందులు నాశనం చేస్తుండటంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల తక్షణ సహాయం కోసం విజ్ఞప్తి చేస్తున్నారు. ఎడపల్లి మండలం అంబం గ్రామానికి చెందిన రైతు బోయి అబ్బయ్య, తన పొలంలో నాటిన పంటలను ఊర పందుల గుంపులు సర్వనాశనం చేస్తుండటంతో తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు.అంబం శివారులో నాటు వేసిన తన పొలంలో పందులు పడి,పంటలను పూర్తిగా ధ్వంసం చేస్తున్నాయని ఆయన ఆందోళన చెందారు.ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో పంటలు దెబ్బతిని రైతులు నష్టాల్లో కూరుకుపోతున్న తరుణంలో, పందుల బెడద మరింత భారంగా మారిందని అబ్బయ్య వాపోయారు.ఈ సమస్యపై పందుల యజమానులను సంప్రదించినా ఎటువంటి ప్రయోజనం లేదని బోయి అబ్బయ్య తెలిపారు. పందులను అదుపు చేయమని కోరితే,వాటి యజమానులు "మీరేం చేసుకుంటారో చేసుకోండి" అంటూ దురుసుగా,అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు.దీనివల్ల తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నానని అబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు.పంటలు పూర్తిగా నాశనం కావడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని,ఈ పరిస్థితుల్లో పంటను రక్షించుకోవడం ఎలాగో తెలియడం లేదని అబ్బయ్య తెలిపారు.ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి, పందుల బెడద నుండి తమ పంటలను కాపాడాలని,బాధ్యులైన వారి పై చర్యలు తీసుకోవాలని బోయి అబ్బయ్య అధికారులను కోరుతున్నారు.ఇది ఒక్కరి సమస్య కాదని గ్రామ శివారులో ఉన్న పంటపొలాల్లో ఇదే సమస్య తమను ఇబ్బంది పెడుతుందని అన్నదాతల సమస్యలను విని, తక్షణమే పరిష్కరించాలని స్థానిక రైతులు కూడా డిమాండ్ చేస్తున్నారు.



## సిఎస్ఐ పాస్టరేట్ లో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ అధ్యక్ష మండల పరిధిలోని స్థానిక నిజామాబాద్ పాస్టరేట్ లో నిర్వహించనున్న ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. స్థానిక చర్చ్ ఫాదర్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ ఆధ్వర్యంలో అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అయితే రెండు పానెల్ ల తో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం నామినేషన్ దాఖలు చేశారు. దీంతో నామినేషన్ల గడువు ముగిసే సమయానికి మొత్తం 41 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు ఆఖలు చేశారు. ఈనెల 27న నిర్వహించే ఈ ఎన్నికలకు సంబంధించిన ఈ నామినేషన్ల ను గురువారం పరిశీలించి స్క్రూటీని చేసి తుది జాబితాను ప్రకటించనున్నారు. ఇనామినేషన్ల ప్రక్రియలో సహాయక గురువులు రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ కృపాకర్ సహకరించారు.

## గవర్నర్ కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిజామాబాదుకు విచ్చేసిన సందర్భంగా నిజామా బాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గవర్నర్ కు పుష్పగుచ్ఛంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాల యంలో సమీక్ష నిర్వహించారు. అధికారులతో సమావేశమై ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, శాంతి భద్రతల అంశాలపై సుదీర్ఘ చర్చ జరిపారు. గవర్నర్ పర్యటనకు హాజరైన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు గవర్నర్ పర్యటన నిజామాబాదుకు ఎంతో గౌరవ కారణం అని, ఇది జిల్లా అభివృద్ధికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొని గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు.

## గవర్నర్ చేతుల మీదుగా ఎంబీఏ గోల్డ్ మెడల్ అందుకున్న రష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్శిటీలో బుధవారం పట్టభద్రుల మహాసభ (కన్వొకేషన్) లో ఎంబీఏ విభాగంలో ఉత్తమ విద్యార్థిగా ఎంపికైన రష్మి తిగలపల్లికి గోల్డ్ మెడల్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తెలంగాణ యూనివర్శిటీ ఛాన్సలర్, జిష్ణు దేవ్ వర్మ అందజేశారు. రష్మీ ఈ అవార్డును సాధించడంపై యూనివర్శిటీ అధ్యాపక వర్గం, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆమెను అభినందించారు. ఆమె నిరంతర శ్రమ, అంకితభావం, ప్రతిభకు ఇది నిలువెత్తు గుర్తింపుగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పురస్కరించుకుని రశ్మి మాట్లాడుతూ.. ఇది నా జీవితంలో ఒక ముఖ్య ఘట్టమని, నాకు మార్గనిర్దేశనం చేసిన ఉపాధ్యాయులకు, నా కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని భావోద్వేగంగా స్పందించారు. రష్మి తిగలపల్లి, టీ. లత, టీ. అనిల్ కుమార్ దంపతుల రెండవ కుమార్తె, ఆమె తల్లి టీ. లత నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో హెచ్ఆర్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తండ్రి టీ. అనిల్ కుమార్ ఇటీవలే పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా రిటైర్ అయ్యారు. విద్యకు ప్రాధాన్యం ఇచ్చే కుటుంబంలో పెరిగిన రశ్మికి ఇది తగిన గుర్తింపు అని పలువురు కొనియాడారు. ఈ అవార్డు ఆమె భవిష్యత్ కెరీర్‌కు మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉన్నదని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లన్న పై చర్యలు తీసుకోవాలి.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని బోధన్ పట్టణ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బోధన్ పట్టణ కమిటి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవితకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని హెచ్చరిస్తున్నామన్నారు.కవిత బీసీ ఉద్యమం చేస్తే బీసీ నాయకులు రాజసభ సభ్యులు కృష్ణయ్య కూడా కవిత చేస్తున్న బీసీ ఉద్యమానికి మద్దతు తెలియచేశరసని దశాబ్దాలుగా బీసీల ఉద్యమం జరుగుతున్న సమయంలో మల్లన్న ఎక్కడ ఉన్నారో కూడా తెలియదని అన్నారు. మల్లన్న మాట్లాడే భాష మార్చుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు,రాష్ట్ర మైనారిటీ నాయకులు రజాక్ , మాజీ ఫ్లోర్ లీడర్ బెంజరి గంగారాం, నాయకులు, తోకల గంగా రెడ్డి ,ఎన్ఆర్ఐ హైమద్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ , రవిశంకర్ గౌడ్ ,జాదవ్ ప్రవీణ్ నాయక్, నరేష్ కుమార్,గజపాక సాగర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
17-07-2025



# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

## పాల్గొన్న కలెక్టర్, పోలీస్ కమిషనర్, ప్రజాప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టిఎన్జీవో ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ నవదుర్గ మాత ఆలయంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అధ్యక్షతన బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కుమార్ రెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, అఖిలభారత ఉద్యోగ సమైక్య ఉపాధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ గౌడ్, ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా కలెక్టర్ మైదానం లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన బోనాల ఉత్సవానికి స్పెషల్ అట్రాక్షన్ గా వచ్చిన నాని యాదవ్ చే ప్రత్యేక బోనాల పూజలు నిర్వహించారు. అనంతరం అధిక సంఖ్యలో హాజరైన మహిళా ఉద్యోగులు, జిల్లా ప్రజల ఆనందోత్సవాల నడుమ, పోతరాజుల విన్యాసాల నడుమ అంగరంగ వైభవంగా టీఎన్జీవో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. అనంతరం బోనాలను పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల శ్రీశ్రీశ్రీ నవదుర్గ మాత ఆలయంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో



బోనాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ముఖ్య అతిథుల సమక్షంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీఎన్జీవోస్ పక్షాన ముఖ్య అతిథులను దీక్ష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేసిన టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు బృందం. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూనే కుల మతాలకు అతీతంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగంగా ఆషాడ మాస బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, ఉద్యోగులందరికీ ఆ జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బోనాల ఉత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సవానికి టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలక నరసింహారెడ్డి, గైని గంగారం, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శులు కొండల్ రెడ్డి, పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. సతీష్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణ రెడ్డి, కోశాధికారి దినేష్ బాబు, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, శివకుమార్, జాయింట్ సెక్రటరీలు జాఫర్ హుస్సేన్, విశాల్ రెడ్డి, ఇందిరా, గంగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్ కుమార్, ప్రచార కార్యదర్శి ప్రకాష్, నటరాజ్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గురుచరణ్, ఉమా కిరణ్, భూమయ్య, గీతారెడ్డి, విజయలక్ష్మి, శ్రీవేణి, మంగ, సునీల్, స్వామి, అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, రూరల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జ్ఞానేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శశికాంత్ రెడ్డి, విశాల్, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్, భీంగల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్, బోధన్ యూనిట్ అధ్యక్షులు రాజశేఖర్, సర్వే యూనిట్ స్పెషల్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సూర్యప్రకాష్, సతీష్ కుమార్, అన్ని శాఖల ఉద్యోగులు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సిపిఐ పార్టీ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## సిపిఐ పార్టీ నగర కార్యదర్శి వై. ఓమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ నగర కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు. సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం ఓమయ్య మాట్లాడుతూ ఈనెల 19న శనివారం రోజున సిపిఐ పార్టీ జిల్లా మహాసభ నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని, మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ లు హాజరవుతున్నారని అన్నారు. ఈ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విధానాలపై చర్చించడంతోపాటు, జిల్లాలో ప్రజలు కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో సిపిఐ పార్టీగా ఉద్యమాలకు పోరాటాలకు రూపకల్పన చేసుకోవడం జరుగుతుందన్నారు. కావున సిపిఐ పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ నాయకులు రఘురాం నాయక్, ముత్యాలు, సురేష్, రాధా, కుమార్, ఇమ్రాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాద పూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మాను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంలో భాగంగా డిచిపల్లి 7వ బెటాలియన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పుష్పగుచ్ఛం అందజేశారు. అంతకుముందు పోలీసు బృందం గవర్నర్ గౌరవ వందనం అందజేశారు.

# సిపిఎం నాయకులపై ఆర్టీసీ ఉద్యమ కేసు కొట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



2019లో ఆర్ టి సి కార్మికులకు సంఘీభావంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నాలో పోలీసులు నాటి ప్రభుత్వం టిఆర్ఎస్ ఆదేశానుసారం అత్యుత్సాహంగా పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమంగా కేసులు బనాయించి కోర్టుకు పంపటం జరిగింది. నాటి నుంచి కోర్టులో సిపిఎం పార్టీ నాయకులపై పెట్టిన కేసుకు ఆశ నారాయణ న్యాయవాదిగా వాదించి పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేశారని వాదనలు వినిపించడంతో ఎట్టకేలకు ఆరు సంవత్సరాల తర్వాత అంతిమంగా జిల్లా కోర్టు రెండవ సెషన్ జడ్జి కేసును కొట్టివేస్తూ తీర్పును నేడు వెలువరించారు. కేసులో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, కార్యదర్శివర్గ సభ్యురాలు నూర్జహాన్, పార్టీ కార్యకర్తలు కటారి రాములు, నాయక్ వాడి శ్రీనివాస్, సతీష్, పద్మలతోపాటు ఆనాడు పార్టీలో ఉన్న గోవర్ధన్, కృష్ణ ల పై ఈ కేసును కొట్టివేయటంతో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన, కార్మిక వర్గ న్యాయమైన డిమాండ్లపై జరుగుతున్న పోరాటానికి సంఘీభావంగా పనిచేసినందునే నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా కేసులు బనాయించిందని, అక్రమ కేసులు ప్రజా ఉద్యమాలను ఆపలేవని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయటం ప్రతి వ్యక్తులకు ఉన్న హక్కు అని ఆయన తెలిపారు. ఈ కేసును వాదించిన న్యాయవాది ఆశ నారాయణకు, తీర్పును ఇచ్చిన జిల్లా జడ్జికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# "ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో గవర్నర్"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాకు చెందిన వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన కవులు, కళాకారులు, రచయితలు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ఇష్టాగోష్టి జరిపారు. తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కలెక్టరేట్ కు విచ్చేసిన గవర్నర్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాకు చెందిన శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ తదితరులు గవర్నర్ ను పూలబొకేలు అందించి సాదరంగా స్వాగతం పలికారు. జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మొదటగా సందర్శించారు. జిల్లా పాలనాధికారి టి. వినయ్ కృష్ణారెడ్డి ఫోటో ఎగ్జిబిషన్ ఆధారంగా ఆయా శాఖల కార్యక్రమాల వివరాలను తెలియజేయగా గవర్నర్ ఎంతో ఆసక్తితో ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాన్కంపేట్‌లో వనభోజనాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



బోధన్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం వాసవి గ్రూప్ సభ్యులు,గోశాల రోడ్డు, ఎల్బీఎస్ నగర్,గంజి ఆర్టీసీకాలనీ,రాకాసిపేట్ ప్రాంతాల కుటుంబాలతో కలిసి ఎడపల్లి మండలంలోని చారిత్రక శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం,జాన్కంపేట్‌లో ఆధ్యాత్మిక వాతావరణంలో వన భోజనాలు,భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు.పూజల అనంతరం,ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులంతా కలిసి వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక,సామూహిక విందులో సంఘ సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం,బోధన్ పట్టణానికి చెందిన ప్రముఖ అర్చకులు ప్రవీణ్ మహారాజు ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో భక్తిశ్రద్ధలతో హను మాన్ చాలీసా పారాయణం, శ్రీ లక్ష్మీ నరసింహ సూత్రాల భజన కార్యక్రమాలు జరిగాయి. ఈ భజన కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపారు.అనంతరం సభ్యులకు పలు ఆటలపోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సంఘ అధ్యక్షులు గంగం కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పార్శి శ్రీధర్, కోశాధికారి రాజుసెట్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుర ప్రదీప్ గుప్తా, డివిజన్ ఇంచార్జి కంటాల రమేష్,గంజి వెంకటేశం,సురేష్ సెట్,అనిల్ కుమార్ చురుకుగా పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణంలోని 3వ జోన్ కు చెందిన అనుమండ్ల శ్రీనివాస్ కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాస్ నివాసంలో యూత్ ఫర్ సొసైటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ కు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబానికి చెందిన అనుమండ్ల శ్రీనివాస్ టైలరింగ్ చేస్తూ జీవన కొనసాగించేవాడని, ఇటీవల కాలంలో పక్షవాతంతో అతని కుడి చేయి, కుడి కాలు పడిపోవడంతో పూర్తిగా మంచానికే పరిమితమై, లేవలేని పరిస్థితిలో ఉన్నాడన్నారు. వైద్య ఖర్చులకు సైతం ఆసుపత్రికి వెళ్ళలేని పరిస్థితిలో ఉన్న శ్రీనివాస్ కు యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు మొత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి శ్రీనివాస్, అతని కుటుంబ సభ్యులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల గంగాధర్, ఎమ్మెల్యే దృష్టికి పలు కీలక అంశాలను తీసుకెళ్లారు. వికలాంగుల ప్రధాన సమస్యలు,డిమాండ్లైన పెండింగ్ పింఛన్లు తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చేయూత పింఛన్ల కోసం 24 లక్షల 85 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని గంగాధర్ పేర్కొన్నారు. ఈ పెండింగ్ పింఛన్లను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వికలాంగుల కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలని కోరారు. ప్రతి జిల్లాలో టీసీపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ పంచాయతీరాజ్, మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేటివ్ చట్టాలకు సవరణలు చేసి, స్థానిక గ్రామ పంచాయతీలు,మండల,జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు.తమిళనాడు,రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి చట్టాలను అమలు చేస్తున్నాయని గంగాధర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ సమస్యలపై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు, వరదలు.. మరో 24 మంది మృతి

లాహోర్ : పాకిస్థాన్‌లో భారీ వర్షాలతోపాటు వరదలు ముంచెత్తుతున్నాయి. వర్షాల సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో పంజాబ్ ప్రావిన్స్‌లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు. 150 మంది గాయపడ్డారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మృతుల సంఖ్య ఇప్పటికి 140 కు పెరిగింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా లాహోర్, పంజాబ్ లోని కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని, గురువారం వరకు ఇవి కొనసాగుతాయని అధికారులు చెప్పారు. లాహోర్‌లో పిడుగు పడి ఇళ్ల పైకప్పులు కూలిన మూడు సంఘటనల్లో 12 మంది చనిపోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఉన్నారు. థోకర్ నియాజ్ బెయిగ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది. ఫైసలాబాద్‌లో ముగ్గురు, పాక్‌పట్టమ్‌లో ఒకామె, ఇద్దరు పిల్లలు చనిపోయారు. షేక్‌పుర, భక్కర్, బాహవలినగర్, షక్కోట్‌ల్లో ఒక్కొక్కరు వంతున ఒకారోలో ఇద్దరు ఇళ్లు కూలి చనిపోయారు. మంగళవారం నేషనల్ డైసాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) వర్షాల వల్ల కలిగే నష్టాలను అంచనా వేసింది. జూన్ 26 నుంచి ఈ సంఘటనల్లో 116 మంది చనిపోయారని తెలిపింది.

# పేద ప్రజలకు లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివి

## డిస్టిక్ డిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేటజిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)




సమాజంలోపేద ప్రజలకు లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేని డిస్టిక్ డిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో లైన్స్ క్లబ్ సూర్యాపేట వారి సౌజన్యంతో నూతనంగా తుంగతుర్తి ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం తుంగతుర్తి క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బుక్స్ .పెన్నులు పంపిణీ చేశారు. 1917 సంవత్సరంలో లైన్స్ క్లబ్బులు ప్రారంభమై 200కు పైగా దేశాలలో సుమారు 14 లక్షల మంది సభ్యత్వం పొంది అనునిత్యం ఉచిత సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం నూతన క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమ నిర్వ హించారు. క్లబ్ అధ్యక్షునిగా పోలవరపు సంతోష్,ప్రధాన కార్యదర్శిగా పులుసు వెంకన్న, కోశాధికారిగా గుండగాని రాము, ఉపాధ్యక్షులుగా తల్లాడ కేదారి, ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా ఓరుగంటి శ్రీనివాస్,ఎలగందుల గిరి,యాదగిరి గౌడ్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి ఎన్నుకున్నారు. సభ్యులుగా తల్లాడ శ్రీను,గుడిపూడి లక్ష్మణరావు, ఎలగందుల సంజీవ, వీరబోయిన రాములు యాదవ్ ,గుడిపాటి సైదులు,డాక్టర్ యాకానంద చారి,పులుసు వెంకటనారాయణ గౌడ్,యాదగిరి,వేణు,తల్లాడ శ్రీను, ఓరుగంటి సుభాష్,కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఇండక్షన్ ఆఫీసర్ సతీష్ కుమార్, కోడి సంతోష్ సూర్యాపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్ కుమార్, కొండల్ రెడ్డి క్లబ్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
17-07-2025


# "రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది"

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్సర్ జిష్ణుదేవ్ వర్మ
- స్నాతకోత్సవంలో 15 విభాగాల్లో 2014 నుంచి 2023 వరకు 132 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్
- 156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్సర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన రెండవ స్నాకోత్సవం వైస్ -ఛాన్సర్ ఆచార్య టి. యాదగిరిరావు ఆధ్వర్యంలో జరిగింది. విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన స్నాతకోత్సవ ప్రాంగణంలో స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందం, బాంబు డిస్పోజల్ టీం, ఇంటలిజెన్స్ అధికారులు పర్యవేక్షణలో భారీ బందోబస్తు మధ్య అంగరంగ వైభవంగా స్నాతకోత్సవం పూర్తయింది. ఈ సందర్భంగా గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సర్ జిష్ణుదేవ్ వర్మ 7వ పటాలపు గాడ్ ఆఫ్ హెూనర్ టీం, బ్యాండ్ టీం ఆర్ఎస్ఐ కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో గౌరవ వందనం సమర్పించారు. అనంతరం గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ నాతకోత్సవాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ రాష్ట్రం పేరుతో ఏర్పాటుచేసిన తెలంగాణ విశ్వవిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని గర్వంగా చెప్తున్నానని తెలిపారు. చైతన్యవంతమైన ఈ మట్టిలోని ప్రజల ఆకాంక్షలు, సామర్థ్యాలు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, విశేషమైన ప్రగతిపూర్వకమైన సంఘటనలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 2006లో ఆరు కోర్సులతో ప్రారంభమై నేడు ఏడు విభాగాలలో 24 ఉపవిభాగాలుగా 31 కోర్సులతో బిక్నూరు, సారంగపూర్ క్యాంపస్లతో సహా ఇక్కడ ప్రధాన క్యాంపస్ లో విద్యా వికాసం చెందడం ఆనందంగా ఉందన్నారు. గడిచిన 19 సంవత్సరాల కాలంలో



ఇక్కడి అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధకుల ఉమ్మడి కృషి అంకితభావం ప్రతిబింబిస్తుందన్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లు కేవలం విద్యాపరమైన లక్ష్యసాధన మాత్రమే కాదని విశ్వవిద్యాలాయంలో నాణ్యమైన, సాంకేతిక విద్య, ఉపాధి కల్పించే భవిష్యత్ ప్రయాణానికి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. 2023 – 24 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం 51 శాతం పట్టభద్రులు దేశానికి నైపుణ్యాల కొరత తీరుస్తూ ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఈ విశ్వవిద్యాలయం అనేక, ఆశాజనకమైన పారిశ్రామిక విద్యాపరమైన సంబంధాలతో ముందుకు పోవడం స్వాగతించాల్సిందన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు విద్య అంతిమ లక్ష్యం సృజనాత్మకమైన మానవుని తయారు చేయడంతో పాటు ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ చారిత్రాత్మకమైన అభివృద్ధిని స్పృశించడం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ లో చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందనేది విశ్వవిద్యాలయ విజయాలు రుజువు చేస్తున్నాయన్నారు.

### బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయి..

భారత రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారత రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుంచి బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయి అన్నారు. ఆందోళన చెందకుండా అవకాశాల వైపు పరిగెత్తాలి అన్నారు.

వర్తమాన కాలంలో అనేక అవకాశాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను, కౌశలాలను, అభిరుచులను ఉపయోగించుకొని అనేక రకాలుగా స్థిరపడే అవకాశం ఉందన్నారు. వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు, అభిరుచి మేరకు కొందరు పరిశోధకులుగా మరికొందరు పారిశ్రామికవేత్తలుగా, వ్యవస్థాపకులుగా, ప్రజాసేవకులుగా, విద్యావేత్తలుగా ఉన్నత ఉన్నతంగా స్థిరపడుతున్నరన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది జీవితమనేది పందెం లాంటిది కాదని, ఇది ఒక ప్రయాణం మాత్రమేనని గుర్తు చేసినారు. ఈ ప్రయాణానికి సమయస్ఫూర్తి లోతైన అధ్యయనంతో పాటు తీసుకునే నిర్ణయాలు మీద భవిష్యత్ నిర్ణయం జరుగుతుందని తెలిపారు. వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఈ యాదగిరిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న కోర్సుల వివరాలతో పాటు అవస్థాపన సౌకర్యాలను సమగ్రంగా తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో సమీప భవిష్యత్తులో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిపాలనా భవనము 500 మంది విద్యార్థినిలకు అన్ని రకాల వసతులు ఉండే విధమైన బాలికల హాస్టల్ ను, వెయ్యి మంది కెపాసిటీతో ఉండే ఆడిటోరియం అన్ని హంగులతో క్రీడా మైదానం అభివృద్ధి లాంటి భవిష్యత్ ప్రణాళికలను తెలియజేశారు. విశ్వవిద్యాలయం విస్తరణలో భాగంగా విశ్వవిద్యాలయ పరిధిని నిజామాబాదు కామారెడ్డి నుంచి ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు విస్తరించే కృషి చేస్తానన్నారు. ఈ విశ్వవిద్యాలయ మౌలికమైన అభివృద్ధి, ప్రజా ప్రతినిధులతో పాటు, బోధన బోధనేతర సిబ్బంది కృషి మీదనే ఆధారపడుతుందని తెలియజేశారు. ఈ స్నాతకోత్సవంలో 15 విభాగాలలో 2014 నుంచి 2023 వరకు 132 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించారు. 156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలు అందజేశారు. ఈ స్నాతకోత్సవంలో డీన్స్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ నాగరాజు, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రొ అరుణ ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డాక్టర్ ఏ. పున్నయ్య లతో పాటు బోధన బోధ నేతర సిబ్బంది, అతిథులు ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చికిత్సతో క్షయ వ్యాధి నియంత్రణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్షయవ్యాధి అనేది ఒక తీవ్రమైన వ్యాధి అని చికిత్సతో దానిని నయం చేయవచ్చునని, ముందుగా గుర్తించి చికిత్స చేయించుకోవడంతో వ్యాధిని నియంత్రించవచ్చునని డాక్టర్ రాపాక రమేష్, డివై డిఎం, హెచ్ఓ సుధాకర్ నాయక్ లు తెలిపారు. బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ రాపాక రమేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించగా, ఈ శిబిరానికి డివై డిఎం, హెచ్ఓ సుధాకర్ నాయక్, మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్, ఎంపిఓ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సునీత లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, క్షయ వ్యాధి నివారణకై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణకై తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల వెయ్యి రూపాయల చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గమని తెలిపారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి, చికిత్స ప్రారంభించి, వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునన్నారు. తుంపర్లతో ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి, పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అదేవిధంగా ఎక్స్ రే అవసరం ఉన్నవారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 102 వాహనంలో తీసుకెళ్లి, పరీక్షల అనంతరం తిరిగి మరల తీసుకొని రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, పొన్నారం కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు, కాపురపు సతీష్, నీలం ఆనంద్, గోసికె వినయ్, నీలం రవి, ఎంఎల్హెచ్పి లు డాక్టర్ విష్ణుతేజ , భవానీ, అభిజ్ఞ ,శరత్, ఎన్విహెచ్పి జిల్లా ఇంచార్జీ మధుబాబు, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, ఆర్బిఎస్కె సిబ్బంది డాక్టర్ పద్మశ్రీ, ఫార్మాసిస్ట్ అజయ్, ఏఎన్ఎం శ్రీలత ,సూపర్వైజరు కళావతి, విజయ, టిబి సూపర్వైజర్ కుమార్, ఏఎన్ఎం లు గ్లోరి,శంకరవ్వ,జ్యోతి, హెచ్ఎ మధుసుధన్ ,కుమారస్వామి, ఎన్జీవో లు కీరవాణి, లక్ష్మి, ఆశా లు పాల్గొన్నారు.

# కమిటీల పేరుతో కాలం వెళ్లదీస్తున్న గెలిచిన సంఘాలు





### ఎస్సిఈయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణిలో గెలిచిన సంఘాలు స్ట్రక్చర్ సమావేశాలలో మాట్లాడుతున్నామని చెబుతూ, కాలపరిమితి లేని కమిటీల పేరు చెప్పి, కాలం గడుపుతున్నారే తప్ప సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి విమర్శించారు. బుధవారం ఏరియాలోని కాసీపేట 2 గని పై యూనియన్ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొంత కాలంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై కల్పిస్తున్న అవగాహనను గమనించిన గని కార్మికులు యూనియన్ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో యూనియన్ లో చేరగా వారికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ, సింగరేణిలో ఇప్పటికే క్యాడర్ స్కీముల కమిటీ పేరుతో ఆరు నెలలు గడిపారని, మారుపేరుల సమస్యపై గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో కమిటీ అని చెప్పి ప్రభుత్వం చేతుల్లో ఉందని చేతులెత్తేసారని, ఇక కార్మికులందరూ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న సొంతింటి కల కమిటీ ఊసే ఎత్తడం లేదని పైగా యాజమాన్యం ఎంతో ఖర్చు పెట్టి కొత్త క్వార్టర్ లు కడుతున్నామంటే వ్యతిరేకించకుండా, చూస్తూ ఉండిపోవడం ఏ విధంగా సరైనదని, దానికి బదులు ఎవరి క్వార్టర్ వారికే ఇస్తే యాజమాన్యంపై ఎలాంటి భారం పడకుండా సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు. పెర్క్స్ పై ఆదాయపన్ను మాఫీలో అధికారులకు లేని అడ్డంకి కార్మికులకు ఎందుకు వస్తుందో స్ట్రక్చరల్ సమావేశాల్లో ప్రశ్నించకుండా కాల పరిమితి లేని కమిటీకి ఒప్పుకున్న ఘనత ఏఐటియుసి గుర్తింపు సంఘానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే లాభాలు ప్రకటించాల్సిన యాజమాన్యం ప్రకటించకుండా ఆలస్యం చేయడం సరికాదని, ఈ నెలలో లాభాలు ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నిర్వహించిన ఎన్నికలకు రెండు సంవత్సరాల కాలపరిమితి గడువు ముగియ వస్తున్నందున వెంటనే గెలిచిన సంఘం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రాతినిధ్య సంఘం పదేపదే వినతి పత్రాలు ఇస్తూ, శాలువాలు, బొకేలకే పరిమితమయ్యారని, మరోవైపు బిజెపి ప్రభుత్వం తెస్తున్న పని గంటల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సమ్మెకు మద్దతు తెలిపిన ఐఎన్టియుసి అసంఘటిత రంగంలో పని గంటల పెంపుకై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై కనీస వేతనాల చైర్మన్ స్పందించి, తన వైఖరి తెలియజేయాలన్నారు. కార్మిక సమస్యలపై అనునిత్యం అవగాహన కల్పించడానికి తరగతులు నిర్వహిస్తూ, ముందుకు పోతున్నామని, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. నిజాయితీగా పనిచేసే యూనియన్ లో ఉండి, సమస్యలపై అటు యాజమాన్యం, ప్రభుత్వాలతో పోరాటాలు చేసేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. యూనియన్ లో చేరిన వారిలో రాజశేఖర్, వినోద్, వెంకటేష్, సంతోష్, చైతన్య, రాజశేఖర్,సంపత్, రాజు, వెంకటేశ్, రాము, రంజిత్ లు కలరు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, రాష్ట్ర నాయకులు నరహరి, ప్రచార కార్యదర్శి మెండు. శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి బుద్ధ సురేష్, నాయకులు ధనిశెట్టి సురేష్, కటకం రమేష్, మహేష్,నవీన్, పంబాల హనుమంతు,శరణ్ లు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### సింగరేణి సిఎండి ఎన్ బలరామ్,డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





సింగరేణి పర్సనల్ విభాగం అధికారులు కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా, సత్వరమే పరిష్కరించాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు లు సూచించారు. బుధవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల పర్సనల్ విభాగాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ తో సింగరేణి కార్మికులకు సంబంధించిన అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈసందర్భంగా సింగరేణి భవన్ నుండి సిఎండి ఎన్ బలరాం,సింగరేణి ప్రధాన కార్యలయం నుండి డైరక్టర్(పా) శ్రీ గౌతమ్ పొట్రు లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల పర్సనల్ విభాగం అధిపతులతో ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయంపై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు, ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమనికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్షం వహించకూడదని సూచించారు. ఈకార్యక్రమంలో సిడిఎన్ జిఎం, కోల్ మూమెంట్ ఈడి, ఎస్డిఎం సుభాని, పర్సనల్ జిఎం, ఇర్ అండ్ పిఎం కవితా నాయుడు, పర్సనల్ జిఎం ఆర్సి బెనెడిట్ట్ నికోలస్, పర్సనల్ జిఎం వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జివి కిరణ్ కుమార్, పర్సనల్ జిఎం ఈఈ సెల్ ఏజిఎం మురళీధర రావు, పర్సనల్ ఏజిఎం జి రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ డిజిఎం లు కే అజయ్ కుమార్, కేసా నారాయణ రావు, 11 ఏరియాల పర్సనల్ విభాగం అధిపతులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హాజరు శాతాన్ని పెంచి సింగరేణి అభివృద్ధికి పాటుపడాలి

### ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త , మందమర్రి :-



సింగరేణి భూగర్భగనులలో హాజరు శాతాన్ని పెంచి, సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి పాటుపడాలని ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక సిఈఆర్ క్లబ్ లో ఏరియాలోని కేకే 5, శాంతిఖని, కేకే ఓసిపి, ఏరియాలోని అన్ని విభాగాల్లో కనీసం 100 మస్టర్లు చేయని, గైర్హాజరు ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టమని, తమ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని వివరించారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ హాజరు శాతాన్ని పెంచుకొని, సింగరేణి అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలన్నారు. ఈ కౌన్సిలింగ్ కు 95 మందికి గాను 33 మంది గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖదీర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, కేకే డిస్పెన్సరి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, డివైపిఎం సందీప్, సీనియర్ పిఓ కార్తీక్, ఏఐటియుసి నాయకులు భీమనాథుని సుదర్శన్, సింగరేణి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎంజెపి పాఠశాలలో ఘనంగా ఆషాడం మాసం బోనాల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని లక్షెట్టిపేట్ పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో ఆషాడ మాసం బోనాలు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎంజెపి పాఠశాల ఆవరణలో అమ్మవారు, పోతురాజు అలంకారంతో విద్యార్థినులు అందరూ ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి బోనం వండి, నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, బోనం అంటే భోజనం అని అర్థమని, అమ్మవారి కోసం మహిళలు మట్టికుండలో పసుపుతో చేసిన అన్నం, దాని కింద మరో కుండలో వేపాకు నీళ్లను తీసుకుంటారు. అదే విధంగా ఈ కుండల మీద ఒక దీపంను వెలిగిస్తారు. ఈ విధంగా బోనాలను నైవేద్యంను తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పిస్తారని, ఈ కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహిస్తారని వివరించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల గురించి విద్యార్థులకు అవగాహన ఉండేలా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నాగులవంచస్థానిక జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణమని, విద్యార్థులందరూ భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని ఏ విధంగా అయితే నిర్వీర్యం చేసిందో అదే బాటలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కూడా నడుస్తుంది, ప్రజాపాలనని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి , కళాశాలకు అనుసంధానంగా ఎస్ఎంఎస్ హాస్టల్ను ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కళాశాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, ప్రభుత్వం విద్యారంగం పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గాదె వరుణ్ కుమార్ పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రాష్ట్ర గవర్నర్ చే కాంపల్లి శంకర్‌కు డాక్టరేట్ పట్టా ప్రదానం

## తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎఫ్ఏసి, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ బుధవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా కామర్స్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి లో గల తెలంగాణ విశ్వవిద్యాలయం నిర్వహించిన రెండవ కాన్వకేషన్ కార్యక్రమంలో ఆయన ఈ ఘనత సాధించారు. 2006లో ప్రారంభమైన తెలంగాణ విశ్వవిద్యాలయంలో మొట్టమొదటి బ్యాచ్ లో ఎంకామ్ ఈ కామర్స్ చదివి, పీజీ పట్టా అందుకున్న ఆయన పీహెచ్డీ రెండవ బ్యాచ్ లో కామర్స్ విభాగంలో మొట్టమొదటి ర్యాంక్ సాధించి, పరిశోధన ప్రారంభించారు. నిర్ణీత కాలంలో పరిశోధన పూర్తి చేసి, కామర్స్ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. దీనికి సంబంధించి కాన్వకేషన్ పట్టాను బుధవారం గవర్నర్ చేతుల మీదుగా సగౌరవంగా అతిరథ మహారథుల సమక్షంలో అందుకున్నారు. శంకర్ విద్యార్థి దశ నుంచి చదువులో చురుకుగా ముందుకు కదిలారు. డిగ్రీ వరకు బెల్లంపల్లిలోనే చదివిన ఆయన పీజీ, పీహెచ్డీ తెలంగాణ విశ్వవిద్యాలయంలో అభ్యసించారు. ఇవేకాక బీఈడీ, బీపీఈడీ, ఎంఏ ఇంగ్లీష్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా జ్యోతిర్ వాస్తు వంటి కోర్సులు సైతం అభ్యసించి, తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి కామర్స్ డాక్టరేట్ పట్టాను రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. కాగా, 2008లో ఉట్నూరులో డిగ్రీ లెక్చరర్ గా ఉద్యోగపర్వం ప్రారంభించిన ఆయన 2013 నుంచి చెన్నూరులో, 2018 నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా కొనసాగుతూ, 2023లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదోన్నతి పొంది, 2024 ఆగస్టులో ప్రిన్సిపాల్ ఎఫేఏసీ అయ్యారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో కామర్స్ పీహెచ్డీ సెలక్షన్ పరీక్షల్లో యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి, పేద ప్రజల ఆర్థిక అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన ముద్ర అనే విషయంపై కామర్స్ లో పర్ఫామెన్స్ ఎనాలసిస్ ఆఫ్ ముద్ర, ఏ స్టడీ ఆన్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ టు ఎంఎస్ ఎంఇస్ అనే పరిశోధన పూర్తిచేసి, ప్రొఫెసర్ మాదారపు యాదగిరి పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేయగా, ప్రొఫెసర్ గోపిశెట్టి రాంబాబు సహాయ సహకారాలు అందించారు. డాక్టర్ కాంపల్లి శంకర్ ప్రస్తుతం తాను డిగ్రీ చదువుకున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ఫుల్ అడిషనల్ చార్జెస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్నారు. ఇక విద్యా రంగంలో నిత్యం తలమునకలై ఉంటూనే అటు వ్యక్తిగతంగా సేవా మార్గంలో పయనిస్తున్నారు. షిరిడి సాయి బోధనలు, బాయిజమ్మ సేవా మార్గంలో ఐదేళ్ల క్రితమే



బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ పెట్టి, మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో పేద ప్రజలకు నిత్య అన్నదానం, ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గర్భిణులు, బాలింతలు, రోగులకు, డయాలసిస్ పేషంట్లకు అన్నదానం చేస్తున్నారు. వివిధ ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకొని మారుమూల గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అన్నదానంతో పాటు దుప్పట్ల పంపిణీ, స్వెటర్ల పంపిణీ, విద్యా సేవలు చేయడంతో పాటు ట్రస్ట్ ఆధ్వర్యంలో వీలైనంతవరకు ఆయా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. శంకర్ విద్యారంగంలో, సేవా రంగంలో అహర్నిశలు శ్రమిస్తూ, పలువురి ప్రశంసలు పొందుతున్నారు. కాగా డాక్టరేట్ పట్టాను గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ కాంపల్లి శంకర్ అందుకోవడం పై ఆయన బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, కళాశాల సహ ఉద్యోగులు, వర్సిటీ ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్రెడ్డితో కలిసి సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. పాఠశాల, విద్యాలయంలో కిటికీలు, తలుపులు, మూత్రశాలలు, ఫ్యాన్లు, లైట్లు ఇతర పాడైన వాటిని పరిశీలించి, మరమ్మత్తులు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వృద్ధులు విత్తంతుల వికలాంగుల పెన్షన్ వెంటనే పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ఖమ్మం టీఎన్జీవో ఫంక్షన్ హాల్ 18న సాయంత్రం4 గంటలకు మహాసభకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ మహాసభను ఏర్పాటు చేయటం జరిగింది .ఈ సభకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు వృద్ధులు ,వితంతువులు , మాదిగ జాతి రక్తసంబంధీకులు వేల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి రవీంద్ర మాదిగ ,చాట్ల రాజేష్ మాదిగ ,వేల్పుల హరికృష్ణ మాదిగ ,కుక్కల దిలీప్ మాదిగ, వేల్పుల నాగుల మేర మాదిగ, ఇసుకల సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పై వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోము

## కన్నెబోయిన సీతారామయ్య



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోము అని తెలంగాణ గ్రామీణ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కన్నెబోయిన సీతారామయ్య సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పది మందికి మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి సేవలు అపారమైనవి. వందల కోట్ల రూపాయలతో పాలేరు అభివృద్ధికి కృషి చేస్తున్నారు. మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న మహానుభావుని అవమానించడం తగదుఅని సీతారామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పొంగులేటి ఎదుగుదలను చూసి ఓర్చలేక అసభ్యంగా మాట్లాడుతున్నారని పేర్కొంటూ, మళ్లీ ఇలాంటివి జరిగినట్లయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిక ఇచ్చారు.

# సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి సకాలంలో బిల్లులు పొందండి

## చుంచు శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి సకాలంలో బిల్లులు పొందవచ్చునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చుంచు శ్రీనివాసరావు పిలుపునిచ్చినారు. ఆయన నాగులవంచ రైతు వేదిక నందు గృహనిర్మాణ లబ్ధిదారులకు జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడినారు. ప్రభుత్వం లబ్ధిదారునికి చక్కటి అవకాశం ఇచ్చిందని, దాన్నిసద్విని యోగ పర్చుకోవాలని ఆయన కోరినారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి నిబంధనలు పాటిస్తూ గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆయన కోరినారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ప్రియాంక, నాగులవంచ గ్రామ కార్యదర్శి చిరంజీవి ,వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఆపరేటర్లతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవనాలలో నెలకొన్న మరమ్మత్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, విద్యార్థులకు అందించే త్రాగునీరు, మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, ఒక రోజు అక్కడ నిద్రించాలని, మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించి,



విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ప్రభుత్వంచే గుర్తించబడిన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన పంట సాగు మెళకువలను అందించాలని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణాలు, మరమ్మత్తులు త్వరగా పూర్తి చేసేలా పనులను పర్యవేక్షించాలి న్నారు. రేషన్ కార్డుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి, నిబంధనల ప్రకారం మంజూరు చేసే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ తో ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఈ క్రమంలో నీటి ట్యాంక్ మోటార్లు, పైప్లైన్ల లీకేజీ మరమ్మత్తులను తక్షణమే చేపట్టిన నీటి సరఫరాను పునఃరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేలా సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ అందించాలని, అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని తెలిపారు. నర్సరీలలో మొక్కల పెంపకం నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని, అర్హులైన జాబ్ కార్డులు కలిగిన ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. పాఠశాల, విద్యాలయంలో కిటికీలు, తలుపులు, మూత్రశాలలు, ఫ్యాన్లు, లైట్లు ఇతర పాడైన వాటిని పరిశీలించి, మరమ్మత్తులు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో పాడయిన ఆర్ఓ ప్లాంట్ను మరమ్మత్తు చేసి పునఃరుద్ధరించి, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అవార్డ్ గ్రహీతను సన్మానించిన సిఐటియు నాయకులు

## మహానంది పురస్కారం అభినందనీయం

## ఎస్సిఈయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:-

అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల జాతీయస్థాయిలో మహానంది అవార్డు అందుకున్న జర్నలిస్టు జాడ క్రాంతి కుమార్(టైమ్స్ ఆఫ్ వార్త, జిల్లా ప్రతినిధి) ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి, జాతీయ స్థాయిలో అవార్డు పొందడం అభినందనీయమని, శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనేక వార్త సమాచారాన్ని చేరవేస్తూ, తనకంటూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని, ఈ అర్హత కలగజేసినందుకు ఆ సంస్థకు అభినందనలు తెలుపుతూ, చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు అవగతం అయ్యేలా, నిజాలను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం ప్రజలకు, అదేవిధంగా ప్రభుత్వానికి అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. అవార్డుతో జిల్లా జర్నలిస్టులకు దేశ వ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు సిఐటియు నాయకులు వ్యాఖ్యానించారు. పత్రికా రంగంలో నిబద్ధతతో పని చేస్తూ ప్రజా, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పాలకుల దృష్టికి తీసుకు రావడంలో ముందుంటారన్నారు. ఒత్తిడి ఎదుర్కొన్నప్పటికీ కార్మిక వర్గం, ప్రజా సమస్యల పరిష్కారాలు ఏనాడు అధైర్యపడకుండా వార్త కథనాలు అందిస్తూ, పాలకులకు చలనం కలిగించాడన్నారు. రానున్న రోజుల్లో తన కళానికి మరింత పదును పెట్టి, ప్రజలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి పాలకులకు దృష్టికి తీసుకువచ్చేలా సమగ్రమైన వార్త కథనాలు అందించాలని, విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ, మరిన్ని అవార్డులు రివార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, రాష్ట్ర నాయకులు నరహరి, మెండు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
17-07-2025


## లాబానా సమాజ్ సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి పరిష్కారం కోసం పోరాటం

**లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్**

**చలో ఢిల్లీ పార్లమెంటరీ సెషన్**

**తరలి రావాలని పిలుపు..**

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి



కామారెడ్డి జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కను లాబానా సమాజ్ నాయకులు కలిశారు. గత 30 సంవత్సరాలుగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నప్పటికీ, నాలుగు ప్రభుత్వాలు మారినా తమకు న్యాయం జరగలేదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో మంత్రి సీతక్క తమకు హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ, తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పరిష్కరించాలని, ముఖ్యమంత్రితో తమకు సమావేశం ఏర్పాటు చేసి తమ డిమాండ్లను నెరవేర్చాలని లాబానా సమాజ్ నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మంత్రికి సన్మానం చేసి మెమోరాండం సమర్పించారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సహకారంతోనే మంత్రిని కలిసినట్లు తెలిపారు. మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి హయాం నుండే లాబానా సమాజ్ సమస్యలు ఉన్నాయని సీతక్కకు వివరించినట్లు తెలిపారు. అనంతరం లాబానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, "మారో నంగారా జాగో లాబానా" నినాదంతో తెలంగాణలోని అన్ని జిల్లాల, మండలాల, గ్రామస్థాయి లాబానా నాయకులు 'చలో ఢిల్లీ లాబానా పార్లమెంటరీ సెషన్'కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాన్ సింగ్ నాయక్ అధ్యక్షుడితో పాటు చందా నాయక్, మాజీ ఎంపీపీ దశ్రత్ నాయక్, ఉదల్ సింగ్ సొసైటీ వైస్ ఛైర్మన్, సరిచంద్, శంకర్ పాల్గొన్నారు.

## హక్కులను కాపాడేందుకే హ్యూమన్ రైట్స్ పని చేస్తుంది

**మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన**

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్




విద్యార్థి దశ నుండే మానవ హక్కుల పై అవగాహన పెంపొందించుకోవాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం ఏ సలీం విద్యార్థులకు సూచించారు. మానవ హక్కుల సహాయ సంఘం జిల్లా అధ్యక్షులు ముసర్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వడ్లూరు ఎల్లారెడ్డి జెడ్ పి హెచ్ ఎస్ లో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం నవీన జ్యోతి అధ్యక్షతన బుధవారం హ్యూమన్ రైట్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సలీం మానవ హక్కుల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షబానా ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు మానవ హక్కుల గురించి వివరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ అంటే ఒక మనిషి స్వేచ్ఛగా , ఒత్తిడి లేకుండా, నిర్భయంగా, హుందాగా, ఆర్థికంగా, గౌరవప్రదంగా, సామాజికంగా తన జీవితాన్ని ఆనందంగా జీవించడమే హ్యూమన్ రైట్స్ గా చెప్పుకోవచ్చు. మనిషి పుట్టుకతో స్వేచ్ఛగా పుట్టిన తాను ఎదుగుతున్న సమయంలో నిత్య జీవితంలో కొన్ని హక్కులను కోల్పోతూ వస్తున్నాడు. జాతీయ మానవ హక్కుల కమిషన్ భారత దేశ స్థాయిలో ప్రజల యొక్క హక్కులను కాపాడడం కోసం ఒక రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థగా ముందుకెళ్తుంది. ఎక్కడైతే మానవుల హక్కులు ఉల్లంఘించబడతాయో అక్కడ వెనుకబాటుతనం ఏర్పడుతుంది. అక్కడ అరాచకాలు కనిపిస్తాయి. ఎక్కడైతే మనవ హక్కులు పరిరక్షించబడతాయో అక్కడ అభివృద్ధి కనబడుతుందన్నా రు. అక్కడ ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని వారి పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు దేశంలో నిత్యం ఏదో ఒక చోట మానవులపై ఉల్లంఘన జరుగుతుందని అలా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతు న్నప్పుడు పేద ప్రజలు పీడింప బడుతున్నప్పుడు వారి యొక్క పక్షాన నిలబడేదే మానవ హక్కుల సహాయక సంఘమని గుర్తు చేశారు. భారత దేశ స్థాయిలో ప్రజల యొక్క హక్కులను కాపాడడం కోసం ఒక రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన సంస్థ ఈ హ్యూమన్ రైట్స్. జాతీయ మానవ హక్కుల కమిషన్ భారత దేశ స్థాయిలో ప్రజల యొక్క హక్కులను కాపాడడం కోసం ఒక రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థ అని అన్నారు. ప్రతిఏటా డిసెంబర్ 10న హ్యూమన్ రైట్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తారని చెప్పారు. మీరు నివసించే ప్రాంతాల్లో మీ హక్కులకు భంగం కలిగితే హ్యూమన్ రైట్స్ సభ్యులను సంప్రదించవచ్చని సూచించారు. విద్యార్థులు కష్టపడి అన్ని రంగాల్లో రాణించాలని లక్ష్యం మీ ఆశయం ఓ తరానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉ ందని. దానిని ప్రతి విద్యార్థి సంపూర్ణంగా వినియోగించుకోవాలని తెలిపారు .తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీ లక్ష్యాలపై ఎన్నో కలలు పెట్టుకుంటారని వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని కోరారు. విద్యార్థులు చదువు విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని చదువు అనేది మంచి ఆయుధం అని దానిని అస్త్రం గా మార్చుకొని జీవితంలో స్థిరపడే దిశగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలకు చెందిన విద్యార్థిని బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన కీర్తికకు సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సలహాదారులు రమణారెడ్డి జోనల్ అధ్యక్షులు ప్రదీప్, శివ పూజ, లింబయ్య, సాదిక్ అలీ, మాధురి శ్రీనివాస్, ఇక శ్రీనివాస్ ,భూపాలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 18న నిర్వహించే వికలాంగుల సింహగర్జన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:




బాన్సువాడ నియోజకవర్గం ఉమ్మడి కోటగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు , వృద్ధాప్య పెన్షన్దారులకు 2000 ఉన్నవారికి 4000 ఇస్తామని ₹4,000 ఉన్నవారికి 6000 ఇస్తామని 100% వికలాంగులు అయినవారికి 15000 ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు చూస్తే ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వికలాంగులకు , పెన్షన్ దారులకు ఇచ్చినటువంటి హామీని విస్మరిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు మోసం చేస్తుంది. ప్రభుత్వం ఈ మోసాన్ని ప్రతిఘటిస్తూ హైదరాబాదులో జరగబోయేట వికలాంగుల సింహగర్జన కార్యక్రమానికి సన్నాహక కార్యక్రమం జూలై 18 న జరగబోయే వికలాంగుల సింహగర్జన కార్యక్రమానికి సన్నాహక కార్యక్రమం మన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గావికలాంగుల ఆత్మబంధువు ,వృద్ధులకు పెద్ద కొడుకు,వితంతువులకుతోబుట్టువు అన్నా పద్మశ్రీ మందకృష్ణ మాదిగవిచ్చేస్తున్నారు అందరూ భారీ ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయగలరు అని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ కే. పోచీరం, కోటగిరి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు హెచ్. శ్రీకాంత్ లు బుధవారం నాడు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు


## బహుజన అలైబలై సభకు రావాలని పోచారంశ్రీనివాస్ రెడ్డి ని ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ఆల్ ఇండియా అంబేద్కర్యువజన సంఘం ఆధ్వర్యంలో 27 జూలై 2025 రోజున కామారెడ్డి లోని కళాభారతిలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలై బలై ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా రావలసిందిగా బుధవారం నాడు తెలంగాణ వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి శాలువాకప్పి సన్మానం చేసి భారత రాజ్యాంగం బుక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల రాజు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, నెర్రె నర్సింహులు,డివిజన్ అధ్యక్షులు బిచ్కుంద ప్రశాంత్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు గైన రవి, డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, మాజీ సర్పంచులు కొత్త బాత్ సాయిలు,తడ్కోల్ రాజు,అంబేత్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మామిడి భూమయ్య, మిర్జాపూర్ శ్రీనివాస్, ఇబ్రహీంపేట్ సాయిలు,పోచయ్యబోండ్ల ,ఎస్ఎస్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి బోన్ల రాజశేఖర్, చంద్రం సాయి తేజ, పాల్గొన్నారు.

## మిర్జాపూర్ లో ఆలైబలై పోస్టర్లను ఆవిష్కరణ చేసినజిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో 27 జూలై 2025 రోజున కామారెడ్డి లోని కళాభారతిలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలై బలై ప్రోగ్రాం గోడ ప్రతులను బుధవారం నాడు బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం మిర్జాపూర్ గ్రామం లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకిబాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, డివిజన్ అధ్యక్షులు బిచ్కుంద ప్రశాంత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గైన రవి, డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు, మాజీ సర్పంచులు కొత్త బాత్ సాయిలు తడ్కోల్ రాజు, మండల అంబేత్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మామిడి భూమయ్య, మిర్జాపూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అలాయ్ బలై కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలోమీర్జపూర్ ఉపాధ్యక్షులు పోచయ్య,బోండ్ల ఎస్ఎస్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి బోన్ల రాజశేఖర్, గ్యార చంద్రం, సాయి తేజ ,తదితరులు, పాల్గొన్నారు.

## ఎం ఎస్ ఎన్ కెమికల్ పరిశ్రమలో బోనాల ఊరేగింపు

టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్



భిక్కనూరు మండలం ఎం ఎస్ ఎన్ పరిశ్రమలో బుధవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కెమికల్ పరిశ్రమంలో గల పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎం ఎస్ ఎన్ కంపెనీ హెచ్ఆర్ హెచ్ ఆర్ మేనేజర్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. సమృద్ధిగా వర్షాలు పడి పంటలు పడాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి అడ్డంగా దొరికిన ఇఎన్సీ

హైదరాబాద్ : రాష్ట్రంలో ఎసిబి దూకుడు పెంచింది. అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమంలో ఎసిబికి మరో అవినీతి అధికారి అడ్డంగా దొరికాడు. హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయంలో ఎసిబి బుధవారం సోదాలు చేసింది. లంచం తీసుకుంటూ ఇఎన్సీ కనకరత్నం ఎసిబి వలకు చిక్కాడు. డిఇ బదిలీ కోసం రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సదరు డిఇని తాండూరు నుంచి వికారాబాద్ బదిలీ కోసం ఇఎన్సీ రూ.50వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు బాధిత డిఇ ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా ఇఎన్సీ కనకరత్నంను అదుపులోకి తీసుకున్నారు. కనకరత్నంపై ఎసిబి కేసు నమోదు చేసింది. పంచాయతీరాజ్ కార్యాలయంతో పాటు కెపిహెచ్‌బి కాలనీ లోని ఆయన నివాసంలోనూ ఎసిబి సోదాలు నిర్వహించింది. అనంతరం కనకరత్నంను అరెస్టు చేసినట్లు ఎసిబి డిఎస్పీ శ్రీధర్ వెల్లడిం చారు.

## ప్రొద్దుటూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం కొరకు ముగ్గుల పోసే కార్యక్రమంలో పాల్గొన్న మండల హౌసింగ్ ఏ ఈ ప్రియాంక,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ,నాగలిగొండ , కోమట్ల గూడెం ,ప్రొద్దుటూరు పంచాయతీల కార్యదర్శులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల విడుదల కోసం సీఎం రేవంత్ రెడ్డికి విద్యార్థుల విజ్ఞప్తి

**పి. డి. ఎస్. యూ జిల్లా అధ్యక్షుడు అనుముల సతీష్**




టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి

కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అనుముల సతీష్ ఆధ్వర్యంలో బుధవారం గాంధారిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్‌కార్డులు రాశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ఈ పోస్ట్‌కార్డుల ద్వారా విజ్ఞప్తి చేశారు. విద్యాభివృద్ధిని ప్రధాన అజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీలను విస్మరించిందని అనుముల సతీష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ₹8,000 కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన హైలైట్ చేశారు. ఈ ఆలస్యం కారణంగా ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కళాశాల యాజమాన్యాలు బకాయిలు చెల్లించకపోవడంతో వారి సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని సతీష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పోస్ట్‌కార్డులను గాంధారి పోస్టాఫీసు నుండి తెలంగాణ సచివాలయానికి పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మోజి రామ్ నాయకులు గణేష్, సురేష్, నరేష్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**ఏఎస్పీ చైతన్య రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త– బిక్కనూర్

భిక్నూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధికి సంబంధించిన బ్యాంకు అధికారులతో కామారెడ్డి ఏఎస్పీ చైతన్యారెడ్డి భిక్నూర్ పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించారు, బ్యాంకుల, ఏటీఎం ల భద్రత దృష్ట్యా అన్ని దిశలలో, బ్యాంకు ప్రాంగణం ముందు మరియు వెనుక వైపులా కవర్ చేసే పరిసర ప్రాంతాలలో సిసి టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారూ, బ్యాంకులలో అలారం సరిగ్గా నిర్వహించాల్సిన విధానం గురించి చర్చించారు, మరియు ప్రజా భద్రతా చట్టం కింద బ్యాంకు అధికారులకు నోటీసులు జారీ చేసి తగు జాగ్రత్తలు త్వరితగతిన తీసుకోవాలని కామారెడ్డి అడిషనల్ ఎస్.పి. చైతన్యారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భిక్నూరు సిఐ సంపత్ కుమార్, భిక్కనూర్ ఎస్.ఐ ఆంజనేయులు, బీబీపేట్ ఎస్.ఐ. ప్రభాకర్, దోమకొండ ఎస్.ఐ. స్రవంతి మరియు అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు

## డా. పెద్దబూరి సత్యం కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్



టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

గాంధారి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ పెద్దబూరి సత్యం తెలంగాణ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యం మాట్లాడుతూ, తాను సోషల్ సైన్స్ విభాగంలో సోషల్ వర్క్ లో "తెలంగాణ రాష్ట్రంలో సామాజిక కార్యకర్తల ఉద్యోగ అవశ్యకత" అనే అంశంపై పరిశోధనలు పూర్తి చేసినట్లు తెలిపారు. యూనివర్సిటీలో రెండవ స్నాతకోత్సవం జరపాలని ఉద్యమం మొదలుపెట్టిన వ్యక్తి, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారందరికీ పట్టాలు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారని, ఆయనను పలువురు అధ్యాపకులు అభినందించారని కూడా డాక్టర్ సత్యం పేర్కొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
17-07-2025


## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందచేత..

### ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట గొప్ప వరం..

### టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ కి కి చెందిన 1) మాయావతి మహా పత్ర వైఫ్/ఆఫ్ సుభాష్ 60,000 రూపాయల చెక్కు,2) ఫతేనగర్ నగర్ కి చెందిన ఎం నరేష్ సన్/ఆఫ్ మచ్చ బాలరాజ్ కి 60,000 రూపాయల చెక్కు,3) ఫతేనగర్ డివిజన్ కి చెందిన సయ్యద్ అల్తాఫ్ సన్/ ఆఫ్ సయ్యద్ అబ్రార్ 57,500 రూపాయల చెక్కు, 4) బాలనగర్ షబ్బీర్ మొహమ్మద్ సన్/ఆఫ్ మహమ్మద్ షరీఫ్ 42,500 రూపాయల చెక్కులు, మంజూరైనవి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తూ చేసుకోగ 2,20000/- రూపాయలు మంజూరైన చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా మూసాపేటలోని హేమదుర్గ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఅందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, కిట్టు, హమీద్, అయాజ్, రాజ్ పటేల్, మద్దుం, రవీందర్, ఆసిఫ్ ,సలీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు....

# విశ్వ విద్యాలయ ప్రతిష్టను దెబ్బ తీయటం భావ్యం కాదు..

### స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం జేఎన్ టియూ విద్యార్థి సంఘాలు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఏదైతే నిన్న ఒక ప్రధాన మీడియా సంస్థ జేఎన్టీయూ మీద ప్రత్యేక కథనాన్ని చేసింది. దానికి సంబంధించి విశ్వ విద్యాలయ ప్రతిష్టను మసకబార్చటం మంచిది కాదని మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్ మాట్లాడుతూ ఓ ప్రధాన మీడియా సంస్థ విశ్వవిద్యాలయ విద్యార్థులను తప్పుదారి పట్టించే విధంగా అక్రమాలకు కేరాఫ్ గా జేఎన్టీయూ విశ్వ విద్యాలయం ఉందని వార్తలు ప్రచారం చేయడం బాధాకరం అని అన్నారు. జేఎన్టీయూ విశ్వవిద్యాలయ సాంకేతిక ఆవిష్కరణలకు నిలయం ప్రతి సంవత్సరం సమాజం కు ఉపయోగపడే ఆవిష్కరణలు చేస్తుంది విశ్వవిద్యాలయంలో అధ్యాపక సిబ్బంది లేరు అని నిందలు మోపడం భావ్యం కాదు ఆధారాలు చూపెట్ట కపోవడం బాధాకరం విశ్వవిద్యాలయాలకు నిధులు ప్రభుత్వం విడుదల చేయని కారణంగా అటనామస్ కళాశాలల నుంచి రావాల్సిన కామన్ సర్వీస్ ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు, ఎక్కడ ఏ పదున్నతుల్లో అక్రమాలకు పాల్పడ్డారు అనే ఆధారాలు బయట పెట్టాల్సిన అవసరం ఉంది.ప్రధాన మీడియా సంస్థ అవగాహన రహిత్యంగా కథనం ప్రచురించినట్లు ఉందని మండి పడ్డారు, సాధారణ విద్యార్థులు బాగానే ఉన్నారు, గత వైస్ ఛాన్సలర్ కట్టా నరసింహా రెడ్డి గారి హయాం లో ప్రతి డిపార్ట్మెంట్లో ఒక సెమినార్ హాల్, అద్భుతమైన బాస్కెట్బాల్ కోర్ట్, టిటి కోర్ట్, వసతి గృహలలో లైబ్రరీ సదుపాయం, అతి అద్భుతంగా ఆరు అంతస్తుల భవనం కడితే అది వాడుకోకుండా నిరుయోపయోగంగా ఉంచి, అనవసరంగా భవనాన్ని నిర్మించారు అని అనడంలో అర్థం లేదు కదా. ప్రొఫెసర్ గా పనిచేసే వయసును 65 కు పెంచారు, అటువంటిది వైస్ ఛాన్సర్ పదవికి 62 సంవత్సరాల వయసు ఉండాలని చెప్పడం అర్థర హిత్యంగా ఉంది, అని అన్నారు. గతంలో కూడా ఒకరిద్దరు వ్యక్తులు రెండుసార్లు వైస్ ఛాన్సర్ గా పని చేశారు. కేవలం ఒక కట్టా నరసింహా రెడ్డి మాత్రమే చేశాడని తప్పుడు ప్రచారం పట్ల మీడియా యాజమాన్యం జాగరూకతతో ఉండాలి. కట్ట నరసింహారెడ్డి మాత్రమే బయటనుంచి వచ్చిన అధ్యాపకుడు, మిగతా పాలనపరమైన బాధ్యతలతో ఉన్న వారందరూ జేఎన్టీయూ విశ్వవిద్యాలయం కు చెందిన వారే. మరి కేవలం వీసి మాత్రమే ఏదో భయభ్రాంతులకు గురి చేసి పని చేయించారు అని ఆరోపించటం సరికాదు. అధ్యాపకులు సైతం విశ్వవిద్యాలయం గురించి మంచి చెడు ఆలోచించాలి కదా అని అన్నారు. వైస్ ఛాన్సలర్ లు ఉన్నంతకాలం అనుకూలంగా పనిచేయడం, అనుకూలంగా మాట్లాడటం, వైస్ ఛాన్సలర్ పదవి కాలం పూర్తి అయి పోగానే మీద రాళ్లు వేసే విష సంస్కృతికి విశ్వ విద్యాలయ సిబ్బంది సైతం చరమ గీతం పాడాలి అని అన్నారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు నిధులు లేకుండా విశ్వవిద్యాలయం ఎలా నడపాలి, అధ్యాపకులు లేనప్పుడు ట్రాన్స్ఫర్స్, డిప్యూటేషన్ చేయకుండా ఏమి చేయాలో సమాజం సైతం ఆలోచించాలి అని పేర్కొన్నారు, వేరే కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల పిల్లల చదువులు, వారి కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ట్రాన్స్ఫర్లు డిప్యుటేషన్ లు జరిగాయి తప్ప ఇంకొకటి కాదు అనే విషయం గ్రహించాలని అన్నారు. సదరు యాజమాన్యం సరైన ఆధారాలు ఉంటే బయట పెట్టీ సంబంధిత అధికారులు పై చర్యలు తీసుకుంటే మేము కూడా స్వాగతిస్తాం. అంతే కానీ ఉరికే విశ్వ విద్యాలయం పై ఆరోపణలు చేయటం వల్ల విద్యార్థులమైన మా డిగ్రీలకు విలువ లేకుండా జరిగే ప్రమాదం ఉన్నది అని అన్నారు.ఈ పత్రిక సమావేశంలో విద్యార్థి నాయకులు కరుణాకర రెడ్డి, తేజ, అశోక్ గౌడ్,జగన్, భాను ప్రకాశ్, రాహుల్ నాయక్,బ్రహ్మం,అరవింద,సచిన్ పాల్గొన్నారు..

# ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, మంత్రులు, పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్ హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ థీమ్ పార్కును డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, స్థానిక నాయకులతో కలసి పార్క్ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి,పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, శేరిలింగం పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తామని,అధికారుల సమన్వయంతో, పార్కులు, రోడ్లు, డ్రైనేజీలు,నీటి సరఫరా వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ కర్తవ్యమని,ప్రతి ఒక్క పౌరుడు మెరుగైన జీవన ప్రమాణాలను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు..ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు మిరియాల రాఘవరావు,కట్ల శేఖర్ రెడ్డీ, మిరియాల ప్రీతం, శ్రీనివాస్,రాజేశ్వర గౌడ్, ప్రభాకర్, శంకర్, కిషోర్, మోసిన్, రవి, ప్రసాద్ ,హెల్త్ ఆఫీసర్ రవి,కిరణ్,శ్రీనువాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..



# నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.హెచ్.ఎం.సి మూసాపేట్ సర్కిల్ డిసి ఇస్లావత్ నాయక్..

### శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి జి.హెచ్.ఎం.సి మూసాపేట్ 23 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ నాయక్ ని వారి కార్యాలయంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డిసి ఇస్లావత్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనతోపాటు,నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని, సజావుగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తానని అలాగే శుభాకాంక్షలు చెప్పిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగులఅంజిబాబు, సుజాత, సభ్యులు అనిల్ కిషోర్ పాల్గొన్నారు.

# పెద్దమల్లారెడ్డి యువకులకు గవర్నర్ ద్వారా పి హెచ్ డి పట్టా ప్రధానం

టైమ్స్ అఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన వారే దస్తగిరి తెలుగు , బండల సిద్ధరామ గౌడ్ కెమిస్ట్రీ సబ్జెక్టులో పిహెచ్డి పూర్తి చేశారు. వారికి డిచ్పల్లి లో జరిగిన తెలంగాణ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ వర్మ అవార్డులను అందించారు. వారె దస్తగిరి 2018 సంవత్సరంలో తెలుగులో పీ హె చ్ డీ పూర్తి చేశారు. తెలుగు సాహిత్యం ప్రాగ్రూప విమర్శ అనే అంశం పై ప్రొఫెసర్ త్రివేణి పర్యవేక్షణ లో పరిశోధన చేశారు.డా. వారె దస్తగిరి తెలుగు ఉపాధ్యాయులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండారం లో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. డా. బండల సిద్ధరామగౌడ్ కెమిస్ట్రీ సబ్జెక్ట్ లో 2023 లో పీ హె చ్ డీ పట్టా పొందారు. తక్కువ వ్యయమ్ కలిగిన మిశ్రమ లోహ ఆక్సైడ్ తయారీ మరియు వాటి యొక్క ఉపయోగాలు పారిశ్రమలలో ఎంతో ఉపయోగపరంగా రసాయనల తయారిని తక్కువ ఖర్చుతో చేసికోవడానికి క్యాటలిస్ట్ ఉపయోగపడునో పరిశోధించారు. ప్రస్తుతం పాలమూరు యూనివర్సిటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా మిత్రులు, గ్రామ పెద్దలు, నాయకులు అభినందనలు తెలిపారు.






# ముద్దేలి లో వన మహోత్సవం పచ్చదనంపై విద్యార్థులకు అవగాహన

### ఎఫ్ ఆర్ ఓ హేమ చందన



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని ముద్దేలి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హేమ చందన ప్రసంగించారు.ఈ సందర్భంగా హేమ చందన మాట్లాడుతూ, "పచ్చని చెట్లు ప్రగతికి మెట్టు" అనే సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణలో వృక్షాల ప్రాముఖ్యతను, వాటిని పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. విద్యార్థులు పచ్చదనాన్ని పెంపొందించడంలో తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాగుల మొహన్ యాదవ్, గ్రామస్తులు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- పిచ్చి మొక్కలతో నిండిపోయిన డ్రైనేజీలు
- దోమలతో విష జ్వరాలు సోకే ప్రమాదం
- పట్టించుకోని అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని ఉత్తునూరు గ్రామంలో పారిశుద్యం అస్తవ్యస్తంగా తయారయింది. మురుగు కాలువలు పిచ్చి మొక్కలతో నిండిపోయి అధ్వాన్నంగా తయారయ్యాయి. డ్రైనేజీల నుండి దుర్వాసన రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా ఉండడంతో దోమలు విలయతాండవం చేస్తున్నాయి. పారిశుద్ధ్య లోపంతో ప్రజలకు శాపంగా మారిందని నెల రోజుల క్రితం గ్రామస్తు లకు ముగ్గురికి డెంగ్యూ సోకిన సంగతి తెలిసిందే. ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసింది తప్ప చేసింది ఏమీ లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు తీయించి, పిచ్చి మొక్కలకు గడ్డి మందు కొట్టాలని గ్రామస్థులను రోగాల బారిన పడకుండా చూడవలసిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.





**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
17-07-2025
9

# ఏ స్థాయి నాయకులమైన కాంగ్రెస్‌కి విధేయులమే

- ఢిల్లీకి రాజులమైన తల్లికి కొడుకులమే
- భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా గెలిపించి రాజకీయంగా పునర్జీవం పోసిన భువనగిరి కాంగ్రెస్ నాయకుల రుణం తీర్చుకుంటా
- ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి పాటుపడతా
- రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో నేనే ఇన్చార్జికి వచ్చి ఎమ్మెల్యేతో సర్దుబాటు చేసుకుంటూ అభ్యర్థులను గెలిపించుకుంటా
- పార్లమెంట్, భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సొంత కార్యాలయం లేకపోవడం విచారకరం
- తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి ఖాజా భాయి



మినర్వా కాపీ సైజ్ హెూటల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఢిల్లీకి రాజులమైన తల్లికి కొడుకులమే.. కాంగ్రెస్‌లో ఏ స్థాయి నాయకులమైన పార్టీకి ప్రతి ఒక్కరు విధేయులమై ఉండాల్సిందేనని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. భువనగిరి జిల్లా కేంద్రంలో మినర్వా కాఫీసేజ్, బ్లూ ఫాక్స్ రెస్టారెంట్ మరియు బార్ హెూటల్ ను కాంగ్రెస్ ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మినర్వా కాపీ సైజ్ గౌరవ చైర్మన్ పి.ప్రభాకర్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం యాదాద్రి జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని సందర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా స్థాయి పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ పట్టణ పార్టీ నాయకులు ఆయనను నూతన డిసిసి కార్యాలయంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ గతంగా, పటిష్టంగా ఉంటేనే ప్రభుత్వాలు పటిష్టంగా ఉంటాయని ఆయన ఒక్కణించి చెప్పారు. పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూసుకోవడం, వారిని అంచేలు అంచెలుగా పార్టీలో ఎదిగేందుకు ప్రోత్సహించడంతోనే గ్రామీణ, మండల, పట్టణ, జిల్లా స్థాయిలలో పార్టీ క్యాడర్ ఎదుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన మనసులోని మాటను వెల్లడించారు. భువనగిరి నన్ను రాజకీయంగా మరో పటిష్టంగా నిలబడేందుకు పునర్జీవితం పోసిన గడ్డ భువనగిరిని నేను ఎన్నడు మరవబోనని, అంతేగాక తన సొంత నల్గొండ నియోజకవర్గం, ఇతర నియోజకవర్గాలతో పాటు, ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాను అభివృద్ధిపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని హామీ ఇచ్చారు. జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ స్థాయిలో అభ్యర్థులతో పాటు, గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు ను గెలిపించుకునేందుకు స్థానిక ఎమ్మెల్యేలతో సర్దుబాటు చేసుకుంటూ ప్రతి ఒక్కరిని గెలిపించుకోవడం కోసం తానే స్వయంగా రంగంలో దిగి గెలిపించుకునే బాధ్యత తనదేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలిపే



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు

లక్ష్యంగా సమిష్టిగా అందరం కలిసి అభ్యర్థులను గెలిపించుకుందామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ పూత్నాక్ ప్రమోద్ కుమార్, జనగాం ఉపేందర్ రెడ్డి, ఎల్లముల సంజీవరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫ్ యుద్దీన్ గౌరీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతశెట్టి వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి రవి, యాదగిరి గౌడ్ పడిగెల ప్రదీప్, పిట్టల బాలరాజ్, మార్కెట్ చైర్మన్, వెంకటేశం, కృష్ణారెడ్డి సిరికొండ బి శివకుమార్, గుమ్మిడి రమేష్, మంచు కంటి కృష్ణమూర్తి, సామల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## చిత్తారమ్మ ఆలయ బోనాల ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష.. ఎమ్మెల్యే కృష్ణా రావు

బోనాలకు వచ్చే భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి అధికారులకు ఆదేశాలు.. కృష్ణా రావు


టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఆదివారం జరగబోయే బోనాల ఏర్పాట్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అధికారులను ఆదేశించారు.ఆదివారం నాడు చిత్తారమ్మ దేవాలయంలో బోనాల పండుగ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మంచినీళ్ల ఏర్పాట్లు కరెంటు సమస్య తలెత్తకుండ చూడాలని అదేవిధంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీస్ శాఖ వారు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులు పార్కింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉదయం 5 గంటల నుండి భక్తులందరూ ఆలయానికి రావడం మొదలవుతుంది కాబట్టి ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లన్నీ త్వరగా పూర్తిచేయాలని జిహెచ్ఎంసి వారు శానిటేషన్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకొని ఆలయ ప్రాంగణంలో శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఆలయ ఈవో, జిహెచ్ఎంసి అధికారులు, అధికారులు, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు

## ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో బుధవారం నాడు బాన్సువాడ నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ,బాన్సువాడ సబ్ కలెక్టరకిరణ్మయి .ఈకార్యక్రమంలో డి ఆర్ డి ఓ సురేందర్ , బీర్కుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల , వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా , అధికారాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎంఈఓ నాగేశ్వరరావుకు వీడుకోల సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం లోని విద్యాశాఖ కార్యాలయంలో 2017 నుండి 2024 వరకు సేవలందించి బదిలీపై వెళ్లిన మండల ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి పి .నాగేశ్వరరావుకు బుధవారం నాడు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చందర్ తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,తదితరులు, పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక

- అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులను జారీ చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, నూతన రేషన్ కార్డుల జారీ పై జిల్లా అధికారులతో సమీక్ష
- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి ఖాజా భాయి



తమ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంద్రమ్మ భవన నిర్మాణాల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుమలగిరిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి అట్టహాసంగా ప్రారంభించారు, ప్రభుత్వం జారీచేసే ప్రతి రేషన్ కార్డు పేదవాడి ఆత్మ గౌరవానికి సూచికగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా అధికారులతో కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో, చీఫ్ వి ఆలూరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ డి సి పి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల ప్రక్రియ పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచనలు జారీ చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి పై మంత్రి అంశాల వారీగా వివరణ కోరగా సంబంధిత అధికారులు యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 9,374 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని , అందులో బాగంగా 6,836 గృహ నిర్మాణాల జియో టాకింగ్ మార్క్ ఔట్ చేయడం జరిగిందని మంత్రిత్వ వివరించారు, మరికొన్ని ఇంట్లో నిర్మాణాలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని మంత్రితో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో అతి పేదలబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో లోన్లు ఇప్పించామని తెలిపారు.జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల జారీ గురించి సంబంధిత అధికారులు మంత్రితో వివరిస్తూ జిల్లాలో 11960 రేషన్ కార్డ్ లు మంజూరు చేయడం జరిగిందని వారిలో 38,328 కుటుంబ సభ్యులు కలిగియున్నారన్నారు. ఇవి కాక మెంబర్ ఎడిషన్ కింద 33879 కార్డ్ లకు గాను 56,645 కుటుంబ సభ్యులను కొత్తగా చేర్చడమైనదని అదే విధముగా జిల్లాలో మొత్తం 45,839 కార్డులకు గాను 94,973 కుటుంబ సభ్యులను నమోదు చేయడం జరిగిందని మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, తో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని బీసీ, ఎస్సి, ఎస్టి, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు సదాశివానగర్ మండల తాసిల్దార్ సత్యనారాయణ కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని (రిప్రెసెంటేషన్) వినతి పత్రం ఇస్తూ జేఏసీ ద్వారా కలెక్టర్ కు తెలియజేయడం జరిగింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ సభ్యులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 26,000 పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి, దానిలో 22 లక్షల పైన బడుగు బలహీనవర్గాల పేద విద్యార్థులు పాఠశాలలో చదువుచున్నారు, వారికి ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాలని , జేఏసీ ఆద్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు లక్ష్మణ్, రాజు, బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల నాయకులు శ్రావణ్ మేర , మల్లేష్ గంగపుత్ర, కవీన్, ప్రభాకర్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## జలవివాదాలపై కమిటీ

(మొదటి పేజీ తరువాయి)..

నాలుగు అంశాలపై చర్చించామనీ, ఆ అంశాలపైనే నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. సమస్యలను పరిష్కరించుకునేందుకే ఉన్నామనీ, గొడవలు పెట్టుకునేందుకు లేమని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాలు గొడవలు పెట్టుకోవాలని కొందరు ఎదురు చూస్తున్నారనీ, అయితే వివాదాలు లేకుండా సమస్యలు పరిష్కరించుకోవడమే తమ ఎజెండా అని తేల్చిచెప్పారు. తెలంగాణ హక్కులను మాజీ సీఎం కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారని విమర్శించారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదిక టెలిమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలు ఉన్నాయనీ, అందుకే టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వివరించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందన్నారు. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించిందని చెప్పారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999